Published from Vijayawada RNI NO:APTEL/2011/41440


# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



ప్రజాభూమి కావలెను ప్రజాభూమి

ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ఉమ్మడి 13 జిల్లాలలో 5 జిల్లాలకు RNI అనుమతి కలిగి ప్రతిరోజు ప్రింటింగ్ అవుతున్న ప్రజాభూమి దినపత్రికకు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి , ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, కర్నూలు జిల్లాలకు బ్యూరో ఇంచార్జ్ లు కావలెను. ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించండి

చీఫ్ ఎడిటర్ 95021 16677



విజయవాడ Vijayawada

సంపుటి:14 సంచిక:91 గురువారం ఆగష్టు 14, 2025 ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి పేజీలు :8 వెల: 3 రూ

Vol.No.14 Issue No.91 Thursday 14 August 2025 Editor: Ankireddypalle Ramamohan Reddy Pages 8 Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana


# ఓ నాయక నీ నీతేమిటీ...?





మీ నాయకత్వం ఎవరి కోసం..
ప్రజాభిమానం ఎక్కడుంది..ఎవరికుంది...!
ప్రజాప్రతినిధులంటే ప్రజా రక్షకులా.. బక్షకులా..
ఒక ఉప ఎన్నికకు ఇంకెన్ని ఉపద్రవాలు సృష్టిస్తారు...
ఈ తీర్పుతో ఈ పార్టీలకు ఒరిగేదేమిటీ..
రాయలసీమ రక్తం తో తడవాల...
మీ స్వలాభం కోసం... ఇంకెంతమంది సర్వం కోల్పోవాలి...
శాంతి భద్రతల సమస్యకు బాధ్యులేవరు...
ప్రభుత్వాలు ఉంటాయి పోతాయి...ప్రజల పరిస్థితేంటీ...
ఒక ప్రాంత వాసులుకు ఇంకొక ప్రాంత మనోభావాలు తెలుసా...
చల్లబడిన కడప లో చిచ్చు లేపితే ఆర్పేదెవరు...
పౌరుషాల గడ్డపై ఈ పార్టీల రగడ ప్రమాదం కాదా...
ఓ ప్రజాప్రతినిధులారా మీ పంతం కోసం ఇంకెన్ని ప్రాణాలు తీస్తారోగా...
ఇదే ప్రజాతీర్పు అనుకుంటే పొరపాటవుతుందేమో...
అభిమానం మన్నది ఊరికే రాదుగా..
మీ పోరాటం.. ఆరాటం..ఇంకెన్ని అలజడులు సృష్టిస్తుందోగా...
ఆనాటి పోలీస్ వేరు...ఈ నాటి పోలీస్ వేరయ్యా...
ప్రజాప్రతినిధులారా మీ ప్రాకులాట కోసం ప్రజల ప్రాణాలు తీయొద్దు..
ఈ ఎన్నిక నేర్పిన పాఠం..గుణపాఠమేమిటీ...

(రామమోహన్ రెడ్డి)

"ఆ చల్లని సముద్ర గర్భం దాచిన బడబానలమెంతోఆ నల్లని ఆకాశంలో కానరాని భాస్కరులెందరో ||ఆ చల్లని||భూగోళం పుట్టుక కోసం రాలిన సుర గోళాలెన్నోఈ మానవ రూపం కోసం జరిగిన పరిణామాలెన్నోఒక రాజుని గెలిపించుటలో ఒరిగిన నర కంఠములెన్నోకుల మతాల సుడిగుండాలకు బలియైన పవిత్రులెందరో ||ఆ చల్లని||మానవ కళ్యాణం కోసం పణమెత్తిన రక్తము ఎంతోరణరక్కసి కరాళ నృత్యం రాచిన పసి ప్రాణాలెన్నోకడుపు కోతతో అల్లాడిన కన్నులలో విషాదమెంతోభూస్వాముల దౌర్జన్యాలకుధన వంతుల దుర్మార్గాలకుదగ్ధమైన బతుకులు ఎన్నో ||ఆ చల్లని||అన్నార్తులు అనాథలుండని ఆ నవయుగమదెంత దూరంకరువంటూ కాటకమంటూ కనిపించని కాలాలెపుడోపసిపాపల నిదుర కనులలో ముసిరిన భవితవ్యం ఎంతోగాయపడిన కవి గుండెలలో రాయబడని కావ్యాలెన్నో ||ఆ చల్లని'అని మహాకవి దాశరథి కృష్ణమాచర్య అనే మహానుభావుడు ఐదు దశబ్దాల క్రితం ఆనాటి పరిస్థితులకు అందమైన అర్ధమయ్యే రీతిలో ఉన్నా...ఆ మహాకావ్యాలు ఇప్పుడు నిజంగా ఈనాటి మానవ సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని చెప్పాలి. ఇలా ఎందుకిలా చెప్పవలసి వచ్చిందంటే సరిగ్గా ఒక నాటి పరిస్థితి నేడు ఫ్యాక్షన్ కు నిలయంగా ఉంటూ పగకోసమే బ్రతికి చావును కూడా లెక్కచేయక ఎన్నో తాళి బొట్లు తెగిపడి ఎర్రటి రక్తంతో తడిసి ముద్దయి గత కొంత కాలంగా ఆ రక్తపు నేల నుండి శాంతి అనే మొక్కలు పెరుగుతున్న తరుణంలో మళ్ళీ రాజకీయ క్రీడ కోసం రగడలు సృష్టించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అనేది సరైన విధానం కాదనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

మిగతా 2లో





## అమరావతిలో మరో ఐటీ కంపెనీ 'బాన్‌బ్లాక్ టెక్నాలజీ' ప్రారంభం

గన్నవరంలోని మేథా పార్క్‌లో 5 వేల చదరపు అడుగుల స్థలంలో ఏర్పాటు
లాంఛనంగా ప్రారంభించిన సీఈవో సౌరి గోవిందరాజన్
ఐటీ కంపెనీ ఏర్పాటు ద్వారా 300 మందికి ఉద్యోగాలు
హెల్త్, ఆటోమేటివ్, రిటైల్, ఆహార రంగాల్లో సేవలు
స్త్రీ శక్తి పథకం ప్రారంభం సందర్భంగా బాన్‌బ్లాక్ పైలట్ ప్రాజెక్ట్
స్పాట్‌ట్‌బస్ పరికరంతో ప్రయాణీకులకు భద్రత, ట్రాకింగ్ సేవలు
త్వరలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేస్తాం
సీఈవో గోవిందరాజన్

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

అమరావతిలోని మరో ఐటీ కంపెనీ కొలువుదీరింది. కేసరపల్లి ఏపీఐఐసీ- ఏస్ అర్బన్ హైటెక్ సిటీలోని మేథ టవర్ ఒకటవ అంతస్తులో బాన్‌బ్లాక్ టెక్నాలజీస్ సంస్థను ఏర్పాటు చేసినట్లు సీఈవో సౌరి గోవిందరాజన్ వెల్లడించారు. ఈ కంపెనీ ద్వారా సుమారు 300 ఉద్యోగాలు అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. బాన్‌బ్లాక్ కంపెనీ ఫార్మా, హెల్త్, ఆటోమేటివ్, రిటైల్,

మిగతా 2లో

## ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం వేసే ప్రసక్తే లేదు



ఏపీని 'గ్రీన్ ఎనర్జీ కారిడార్'గా తీర్చిదిద్దుతామన్న చంద్రబాబు
వినియోగదారులపై విద్యుత్ ఛార్జీల భారం వేయొద్దని అధికారులకు ఆదేశం
ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలపై దృష్టి సారించాలని కీలక సూచన
పంపిణీ నష్టాలు, బహిరంగ మార్కెట్ కొనుగోళ్లు తగ్గించాలని స్పష్టం
వ్యవసాయానికి స్మార్ట్ మీటర్లు వద్దని తేల్చిచెప్పిన ముఖ్యమంత్రి

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆంధ్రప్రదేశ్‌ను 'గ్రీన్ ఎనర్జీ కారిడార్'గా తీర్చిదిద్దాలని, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అదే సమయంలో, విద్యుత్ ఛార్జీలు పెంచి వినియోగదారులపై ఎలాంటి భారం మోపవద్దని ఆయన స్పష్టం చేశారు. బుధవారం అమరావతిలోని తన క్యాంపు కార్యాలయంలో విద్యుత్ సరఫరా, పెట్టుబడులు, ఛార్జీల తగ్గింపు వంటి కీలక అంశాలపై సీఎం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఏపీ ట్రాన్స్‌కో, జెన్‌కో ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ప్రపంచవ్యాప్తంగా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రాష్ట్ర విద్యుత్ రంగంలో స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. "భవిష్యత్ అంతా గ్రీన్ ఎనర్జీదే. పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించి, ఆ ప్రయోజనాలను ప్రజలకు అందించాలి," అని ఆయన పేర్కొన్నారు. రాబోయే రెండు, మూడేళ్లలో రాష్ట్రంలో విద్యుత్ వినియోగం 8.9% పెరిగే అవకాశం ఉందని, ఈ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిని పెంచాలని సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి ఆధునిక సాంకేతికతను ఉపయోగించి అతి తక్కువ ఖర్చుతో విద్యుత్ ఉత్పత్తి చేసే మార్గాలను అన్వేషించాలని అన్నారు. వినియోగదారులపై విద్యుత్ ఛార్జీల భారం వేసే ప్రసక్తే లేదని తేల్చిచెప్పిన సీఎం, ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలను అన్వేషించాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం ఏపీ ట్రాన్స్‌కో ఆధీనంలో ఉన్న ఫైబర్ ఆప్టిక్ నెట్‌వర్క్‌ను లీజుకు ఇవ్వడం ద్వారా అదనపు ఆదాయం సంపాదించవచ్చని తెలిపారు.

మిగతా 2లో

# ఇది ప్రజాస్వామ్యానికి పరాకాష్ఠ



పోలీసులు పచ్చ చొక్కా వేసుకున్నారు...
డీఐజీ కోయ ప్రవీణ్ టీడీపీ నేత బంధువు...
ఆయన సారథ్యంలోనే ఇలా జరిపారు...
వైసీపీ ఏజెంట్లు లేకుండానే పోలింగ్ జరిపారు...
ప్రజల్లో నమ్మకం ఉండాలి..
మంచి చేసి ఉంటే ఆదరిస్తారు..
ఇన్ని జరుగుతున్నా కాంగ్రెస్ నన్నే విమర్శిస్తున్నారు..
రాహుల్ చంద్రబాబు కు రేవంత్ రెడ్డి డీల్ చేస్తాడు...
ఓట్ల తేడాపై ఆనాడే ప్రశ్నించాం..
దమ్ముంటే అన్ని ప్రాంతాల్లో రీ పోలింగ్ జరపాలి...
వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి:

ఈరోజు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కనిపించడం లేదని, అది లేని పరిస్థితి. అందుకు మంగళవారం పులివెందుల, ఒంటిమిట్టలో జరిగిన ఉప ఎన్నికలు ప్రత్యక్ష ఉదాహరణ అని వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి అన్నారు.బుధవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ" రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా పోలింగ్ బూత్‌ల్లో పార్టీకి సంబంధించిన ఏజెంట్ లేకుండా ఎన్నికలు నిర్వహించారు. వైయస్సార్‌సీపీ ప్రతిపక్ష పార్టీ. అయినా నిన్నటి ఎన్నికల్లో పోలింగ్ బూత్‌ల్లో మా పార్టీ ఏజెంట్లను తరిమేశారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో 15 బూత్‌లు ఉండగా, వాటిలో మా పార్టీ ఏజెంట్‌ను ఉండనివ్వలేదు. ఏ ఒక్క ఏజెంట్ కూడా బూత్ దగ్గరకు కూడా పోనీయకుండా చూసి, ఎన్నికల రిగ్గింగ్ చేశారు.పోలీసుల ప్రోద్భలంతో, బూత్‌ల్లోకి ఏజెంట్లను పోనివ్వలేదు. అంత దారుణ ప్రజాస్వామ్యం దేశంలోనే ఎక్కడా ఉండదేమో.మా పార్టీ పోలింగ్ ఏజెంట్ల వద్ద ఉన్న ఫామ్–12 లను టీడీపీ వారు, పోలీసులు లాక్కుని చింపేశారు. గతంలో ఎక్కడా అలా జరగలేదు. ఆ స్థాయిలో ప్రజాస్వామ్యం దిగజారిపోవడం చరిత్రలో చూసి ఉండం. ప్రజాస్వామ్యంలో ఉన్న ప్రతి ఒక్కరూ దీన్ని ప్రశ్నించకపోతే, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోలేకపోతే, గొంతు విప్పకపోతే, అసలు ప్రజాస్వామ్యం అనేది ఉండదు. ఎన్నికలు హాస్యాస్పదమే అవుతాయి. సీఎం చంద్రబాబు, ఆయనతో చేతులు కలిపి అంట కాగుతున్న ఎల్లో మీడియా లక్ష్యం. ప్రజలకు మంచి చేయడం కాదు. పాలకుల మోసాన్ని ప్రశ్నించడం కాదు. దోచుకో. పంచుకో. తినుకో. అదే వారి ఎజెండా.

మిగతా 2లో

## ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం వేసే ప్రసక్తే లేదు

మొదటిపేజీ తరువాయి

ఈ విధానం ద్వారా దాదాపు రూ.7 వేల కోట్ల వరకు ఆదాయం పొందే అవకాశం ఉందని అంచనా వేశారు. బహిరంగ మార్కెట్‌లో విద్యుత్ కొనుగోళ్లను గణనీయంగా తగ్గించాలని, యూనిట్ కొనుగోలు వ్యయాన్ని రూ.4.80కి పరిమితం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని సీఎస్ విజయానంద్ ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రంలో 9 శాతంగా ఉన్న విద్యుత్ పంపిణీ నష్టాలను గణనీయంగా తగ్గించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఫీడర్లను సమర్థవంతంగా నిర్వహించడం, స్థానికంగా ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌ను అక్కడే వినియోగించడం ద్వారా ట్రాన్స్‌మిషన్ నష్టాలను అరికట్టవచ్చని అన్నారు.

గతంలో తాను ప్రవేశపెట్టిన ఎనర్జీ ఆడిటింగ్ విధానాన్ని మళ్లీ అమలు చేసి విద్యుత్ చౌర్యాన్ని, నష్టాలను గుర్తించాలని సూచించారు. పెరిగే డిమాండ్‌ను ఎదుర్కొనేందుకు విద్యుత్ కొనుగోళ్లకు బదులుగా 'పవర్ స్వాపింగ్' వంటి విధానాలను అనుసరించాలని తెలిపారు.

# సంపాదకీయం

## రాహుల్ గాంధీకి టచ్ లో చంద్రబాబు...నిజమేనా ?



జాతీయ రాజకీయాల్లో చాలా చోటు చేసుకుంటున్నాయి. బీజేపీ నాయకత్వంలో కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం పాలన సాగిస్తోంది. మోడీకి వ్యతిరేకంగా రాహుల్ గాంధీ అండ్ కో ఇండియా కూటమిగా స్ట్రాంగ్ అపోజిషన్ గా ఉన్నారు. 2024 ఎన్నికల తరువాత వచ్చిన మార్పు ఏమిటి అంటే లీడర్ ఆఫ్ అపోజిషన్ హోదాలో రాహుల్ ఉన్నారు. గతం కంటే ఎక్కువగా ఇండియా కూటమి సీట్లు పెరిగాయి. అదే సమయంలో బీజేపీకి సొంతంగా బలం లేదు, సింపుల్ మెజారిటీకి చాలా దూరంలో ఆ పార్టీ ఉంది. మిత్రుల సాయంతో కేంద్ర ప్రభుత్వం నడుస్తోంది. గట్టిగా పదునాలుగు నెలలు కాలేదు కానీ మోడీ ప్రభుత్వాన్ని రాహుల్ అండ్ కో దూకుడుగానే సవాల్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జాతీయ స్థాయిలో ఎపుడు ఏమి జరుగుతుందో అన్న చర్చ అయితే ఉంది. జాతీయ రాజకీయాలలో చూస్తే ఎన్డీయే కూటమి ఇండియా కూటమి రెండే ఉన్నాయి. ఈ రెండింటిలోనే దేశంలోని నూటికి తొంబై శాతం పార్టీలు చేరిపోయాయి. పది శాతం పార్టీలు మాత్రం తటస్థంగా ఉన్నాయి. అయితే ఏపీ నుంచి చూస్తే టీడీపీ ఎన్డీయే కూటమిలో ఉంది. మోడీ ఈజ్ గ్రేట్ అని రోజుకు ఒకసారి అయినా చాలా గట్టిగా చంద్రబాబు చెబుతున్నారు. బీజేపీతో పొత్తు కోసం టీడీపీ ఎంత తీవ్రంగా ప్రయత్నం చేసి 2024 ఎన్నికల్లో జత కలిసిందో అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీతో చంద్రబాబు టచ్ లో ఉన్నారు అని వైసీపీ అధినేత జగన్ బాంబు పేల్చారు. తెలంగాణా లో కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి ద్వారా చంద్రబాబు రాహుల్ గాంధీకి టచ్ లో ఉన్నారు అని జగన్ ఆరోపించారు. ఇక రేవంత్ రెడ్డి గతంలో టీడీపీలో ఎంత కీలకంగా ఉండేవారో తెలిసిందే. ఆయన చంద్రబాబుకు అత్యంత సన్నిహితంగా మెలిగిన వారుగా ఉన్నారు. ఇక రేవంత్ రెడ్డితో ఈ రోజుకీ చంద్రబాబుకు మంచి సంబంధాలే ఉన్నాయని బీఆర్ ఎస్ నాయకులు ఆరోపిస్తూ ఉంటారు. ఇక ఏపీలో చూస్తే జగన్ కూడా అదే నమ్ముతారు. ఇపుడు ఆయన దీనికి మరికాస్త పెంచి బాబు రాహుల్ గాంధీకి టచ్ లో ఉంటున్నది నిజం అంటున్నారు. రేవంత్ రెడ్డి ద్వారా ఇదంతా జరుగుతోంది అని చెబుతున్నారు.అయితే తెలుగుదేశం కాంగ్రెస్ కలవడం అన్నది కొత్త విషయం ఏమీ కాదని అంతా అంటారు. 2018లో తెలంగాణాలో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం కాంగ్రెస్ కలసి పోటీ చేశాయి. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాలేదు. కాంగ్రెస్ లో ఉన్న రేవంత్ రెడ్డి ద్వారానే ఈ పొత్తు సాధ్యపడింది అంటారు. ఇక దీనికంటే ముందు బెంగళూరులో కాంగ్రెస్ మిత్రుల ప్రభుత్వం ఏర్పాటు కోసం కాంగ్రెస్ దాని సన్నిహిత పార్టీలతో కలసి బాబు కనిపించారు. ఆ తరువాత తెలంగాణాలో కూడా పొత్తు ఖరారు అయింది. అందువల్ల రాజకీయంగా ఏమైనా జరగవచ్చు అన్న వారూ ఉన్నారు.ఏపీలో ఓట్ల చోరీ మీద రాహుల్ గాంధీ ఎందుకు మాట్లాడరు అని జగన్ సూటిగా ప్రశ్నించారు. ఎందుకు మాట్లాడరు అంటే చంద్రబాబుతో హాట్ లైన్ లో టచ్ లో ఉన్నారు కాబట్టి అని ఆయన అసలు విషయం ఇదే అంటున్నారు. ఇక ఏపీలో 2024 ఎన్నికలలో పోలింగ్ ముగిసేనాటికి కౌంటింగ్ నాటికి 12.5 పెరిగాయి. అంటే 48 లక్షల ఓట్లు ఒకేసారి పెరిగాయని ఆయన చెప్పారు. మరి ఇంత పెద్ద ఎత్తున ఓట్ల చోరీ ఏపీలో జరిగితే రాహుల్ గాంధీ ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. అంతే కాదు ఏపీ కాంగ్రెస్ ఇంచార్జి మాణికం ఠాగూర్ కూడా ఏపీ వ్యవహారాల మీద నోరెత్తరని అమరావతిలో జరుగుతున్న అవినీతి మీద కూడా మౌనంగా ఉంటారని జగన్ విమర్శించారు. మొత్తం మీద చంద్రబాబు రాహుల్ మధ్య కొత్తగా మరోసారి బంధం పెనవేసుకుంటోంది అని జగన్ చెప్పిన వార్త జాతీయ రాజకీయాల్లో అతి పెద్ద చర్చకు దారి తీసే అవకాశం ఉంది. అంతే కాదు బీజేపీ శిబిరంలో కూడా వేడి పుట్టించే చాన్స్ ఉంది అని అంటున్నారు.

# ఓ నాయక నీ నీతేమిటీ...?

మొదటిపేజీ తరువాయి

నిన్న జరిగిన కడపజిల్లా లోని ఒంటిమిట్ట, పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో పోటీకి కూటమి నాయకులు, ఇటు వైసీపీ నాయకులు పోటి కి దిగారు. ఇది సాధారణంగా జరిగే ప్రక్రియ. నిన్న జరిగిన కడపజిల్లా లోని ఒంటిమిట్ట, పులి వెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో పోటీకి కూటమి నాయ కులు, ఇటు వైసీపీ నాయకులు పోటి కి దిగారు. ఇది సాధా రణంగా జరిగే ప్రక్రియే కానీ ఎన్నికల నిర్వహణ సందర్భంగా ఇరు రాజకీయ పార్టీలు చేసిన వైఖరి కారణంగా ఆయా ప్రాంతాల్లో తీవ్రమైన గందరగోళ పరిస్థితి ఏర్పడి ప్రజల్లో శాంతిభద్రతల సమస్య తలెత్తి పలు వివాదాల కు దారితీసిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఇదంతా కూడా వైఎస్సార్ మరణానంతరం ఆ కుటుంబం చీలికలు కావడం వైఎస్ సోదరుడు వైఎస్ వివేకానంద రెడ్డి మరణం ఇవన్నీ కూడా ము ఖ్యంగా కడపజిల్లా రాజజీయాలపై అతి ముఖ్యంగా పులి వెందుల అసెంబ్లీ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభంజనాన్ని తిప్పి కొట్టే ప్రయత్నాలు చేస్తున్నారు అధికార పార్టీ నేతలు. అయితే ఒక సారి ఆ జిల్లా రాజకీయ ముఖచిత్రం చూస్తే కడప పార్లమెంట్, పులివెందుల అసెంబ్లీ వైఎస్ కుటుంబాలకు తప్ప ఇతర పార్టీలకు 1978 నుండి ఆ ప్రాంత ప్రజలు పట్టం కడుతూనే ఉన్నారు.1978లో తొలిసా రిగా పులివెందుల శాసనసభ నియోజకవర్గంనుంచి శాసనసభలో అడుగుపెట్టిన రాజశేఖరరెడ్డి మొత్తం 6 సార్లు పులివెం దుల నుంచి ఎన్నిక కాగా, 4 సార్లు కడప లోక్‌సభ నియోజకవర్గం నుంచి పార్లమెంటులో అడుగుపెట్టాడు. ఆయన పోటీచేసిన ప్రతి ఎన్నిక లలోనూ విజయం సాధించారు. జనతాపార్టీ ప్రభంజనాన్ని తట్టుకొని విజయం సాధించిన తొలి ఎన్నికల (1978) వెంటనే మంత్రిపదవి పొందాడు. ఆ తరువాత వెనువెంటనే ముగ్గురు ముఖ్యమంత్రులు మారినసూ ఆ మూడు మంత్రిమండళ్లలో స్థానం సంపాదించాడు. ఆ తరువాత చాలా కాలం పాటు ఎటువంటి ప్రభుత్వ పదవీ దక్కలేదు. 1989-94 మధ్య ముఖ్యమంత్రి పదవి కోసం ప్రయత్నించినా అవకాశం రాలేదు. 1999లో మళ్ళీ శాసనసభకు ఎన్నికై ప్రతిపక్షనేతగా ఉంటూ తదుపరి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు వ్యూహం రచించాడు.చివరకు 2004 లోముఖ్యమంత్రి గా పగ్గాలు చేపట్టి ఉమ్మడి రాష్ట్రంలో చెరగని ముద్ర వేసుకుని తిరిగి 2009 లో రెండవ సారి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి గా పగ్గాలు చేపట్టిన కొన్ని నెలలకే ఆయన తెలుగు ప్రజలకు దూరం అవ్వడం జరిగింది.తదనంతర పరిణామాల నేపథ్యంలో తండ్రి రాజకీయ వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని ప్రజల్లోకి వచ్చిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర విభజన తరువాత ప్రతిపక్ష నేతగా ,ఆ తరువాత 2019 లో నవ్యాంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రి గా పగ్గాలు చేపట్టి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని అనుకున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఘోరమైన ఓటమిని చవి చూడటం జరిగింది. అయినా కడప జిల్లాలో వైఎస్ చరిస్మా అన్నది ఎక్కడా తగ్గలేదని చెప్పాలి. ఒక నాయకుడికి ఒక జిల్లా మొత్తం చిరకాలంగా పట్టం కట్టడమనేది బహుశా అరుదుగా ఉంటాయని చెప్పాలి.అయితే నవ్యాం ధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా ఉమ్మడి రాష్ట్రంలో కానీ విభజిత రాష్ట్రంలో ముఖ్యమంత్రి గా ప్రతిపక్ష నేత గా సుదీర్ఘ అనుభవం ఉన్న గొప్ప రాజకీయ నేతని అందరికి తెలిదిందే.కానీ నేడు జరుగుతున్న రాజకీయ సమీకరణాలు చూస్తే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనే ఆవేదన వ్యక్తమవు తోంది. ఎన్నికలనేవి ప్రతి ఐదు సంవత్సరాలకోకసారి వస్తుంటాయి పోతుంటాయి.కానీ రాయలసీమ జిల్లాల్లోని ప్రజలు ఇలాంటి ఎన్నికలు సాధారణంగా జరుగు తూ ఉంటాయని అలాంటప్పుడు ఎందుకీ కక్ష లు ,గొడవలు అని కాస్త ఆలోచన చేస్తే బాగుండేది. కానీ ఆనాటి నాయకులు వర్గాలగా విడిపోయి శత్రుత్వం పెంచుకుని ప్రాణాలు తీయడానికి, ప్రాణాలు పోతాయన్న భయం కూడా లేకుండా ఫ్యాక్షన్ ను పెంచి పోషించడం వల్ల ఎన్నో కుటుంబాల లో వెలుగును కోల్పోయి ఆ కుటుంబాలు చిన్నా భిన్నమయ్యాయి. సినిమాలలో చూపినవి యదార్ధ మే. అలాంటి సున్నితమైన, మొండితనం ఉన్న ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు కూడా వారు ఏ పార్టీ వారైనా సరే ప్రజా శ్రేయస్సు కోసం ఆలోచన చేసి ప్రజల జీవితాలు విచ్ఛిన్నం కాకుండా చేయాల్సిన బాధ్యత ఉంది. ఎన్నికలప్పుడు ఏదో ఒక ప్రాంతం నుంచి వచ్చి ఎస్కార్ట్ మధ్య ఏదేదో ప్రసంగాలు చేసి పోతే ఆ తరవాత జరిగే పరిణామాలు ఎదుర్కోవాల్సి వచ్చేది ఆ ప్రాంతంలో ఉన్న చోటా నాయకులు కార్యకర్తలే.ఈ కనీస ధర్మాన్ని విస్మరించి నేతలు కోటలు దాటే మాటలు మాట్లాడి నంత మాత్రనా స్థానిక ప్రజలు తమ అభిమానాన్ని చంపుకునే స్థితికి రాలేరన్న ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మేధావి వర్గాలు భావిస్తున్నాయి. ఇక పోలీస్ వ్యవస్థ అంటే గతానికి ఇప్పటికి చాలా భిన్నమైన పరిస్థితి లో ఉందని చెప్పాలి.ఒక నాడు రాయలసీమ ప్రాంతంలో పని చేసిన ఎంతో మంది ఐపీఎస్ లు నేడు వివిధ హోదాల్లో ఉన్నారు.వారు తమ బాధ్యత లను కత్తిమీద సాములాగా చేసారో లేదో అది అక్కడ ఎదురైనా అనుభవాలను అడిగి తెలుసుకుంటే స్పష్టంగా తెలుస్తుందని మాజీ ఐపిఎస్ లుచెప్పు కొస్తున్నారు.కడపజిల్లా రాజకీయ నేపథ్యమేమిటో జమ్మలమ డుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ని ,అటు వైసీపీ ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి ని అడిగితే పూర్తిగా వివరించి చెబుతారన్నది అక్కడి ప్రజలు భావన. ఇలాంటి పరిస్థితుల్లో కేవలం రెండు జెడ్పీపీటీసీ ఉప ఎన్నికల కోసం ఇరు రాజకీయ పార్టీలు నడుచుకున్న తీరు చూసి ప్రజలు విస్మయం చెందుతున్నారు. ఎన్నికల పలితాలు నేడు వెలువడనున్న నేపథ్యంలో గెలుపు ఓటముల మధ్య ప్రజలకు అశాంతి లేకుండా చూడాలని అధికార, ప్రతిపక్ష పార్టీలకు ప్రజలు తమ ఆవేదన వ్యక్తంచే స్తున్నారు. చూడాలి మరి పలితాల ప్రభావం ఎంత వరకు ఉంటుందో నని.

# ఇది ప్రజాస్వామ్యానికి పరాకాష్ట

మొదటిపేజీ తరువాయి

దీనికి ప్రజాస్వామ్యం సిగ్గుపడాలి.మీ పరిపాలన మీద మీకు నమ్మకం ఉంటే, మీరు ప్రజలకు మంచి చేశారన్న నమ్మకంతో వారు మీకు ఓటు వేస్తార నుకుంటే, ఈ ఎన్నికలు రద్దు చేయండి. కేంద్ర బలగాలు దింపి, వారి ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించండి. మీకు ఆ నమ్మకం లేదు కాబట్టే, మీరు ప్రజలను మోసం చేశారు కాబట్టే, ప్రజలు ఓటు వేయరు కాబట్టే, విచ్చలవిడిగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు.ప్రతి బూత్‌కు సంబంధించిన వెబ్ కాస్టింగ్ వైయస్సార్‌సీపీ అభ్యర్థులకు ఇచ్చే ధైర్యం ఉందా? అలాగే పోలింగ్ బూత్ ఆవరణల్లో సీసీ ఫుటేజ్ బయట పెడతారా? ఆ ధైర్యం ఉందా? ఎవరెవరు బయటి నుంచి వచ్చి, పోలింగ్‌బూత్‌లు ఆక్రమించి దొంగ ఓట్లు వేశారనేది మీకు చూపుతాం. ఇలా అడ్డగోలు రాజకీయాలు చేసే నాయకుణ్ని లీడర్ అనరు. మాన్‌స్టర్ లేదా ఫ్రాడ్‌స్టర్ అంటారు. ఎంత దారుణంగా నిన్నటి ఎన్నికలు జరిగాయంటే.. ఎక్కడైనా ఏ ఊరి ఓటర్లు ఆ ఊరిలోనే ఓట్లు వేస్తారు. ఎప్పుడైనా, ఎక్కడైనా అదే జరుగుతుంది. ఓటర్లు వారి సొంత ఊళ్లలోనే ఓటేయడం సహజం. ఎప్పుడూ అదే జరుగుతుంది.కానీ, ఇక్కడ చంద్రబాబు కుట్రలు ఎలా ఉన్నాయంటే.. పోలింగ్ బూత్‌లు మార్చేశారు. ఎర్రబల్లి నుంచి నల్లపురెడ్డిపల్లికి, నల్లగొండవారిపల్లి నుంచి నల్లపురెడ్డిపల్లికి, మళ్లీ నల్లపురెడ్డిపల్లి వారు ఎర్రబల్లికి.. ఇంకా నల్లపురెడ్డిపల్లి నుంచి నల్లగొండవారిపల్లికి పోయి ఓటు వేయాలంట. 4 కి.మీ నడిచి పోవాలని చూశారు. అలా పోలింగ్ సెంటర్లు అక్కడిది ఇక్కడ.. ఇక్కడిది అక్కడికి మార్చారు. దాదాపు 10,600 ఓట్లకు గానూ, 4 వేల ఓట్లకు సంబంధించిన పరిస్థితి ఇది. స్కెచ్ అక్కడే మొదలైంది. అంటే, ఇంకా వారి ఆలోచన ఏమిటంటే, ఓటర్లు 4 కి.మీ నడిచి పోతుంటే బెదిరించాలి. దాడి చేసి అడ్డగించాలి. ఓటేయకుండా చూడాలి. నిన్న అదే జరిగింది.పులివెందుల జడ్పీటీసీ కింద ఆరు పంచాయితీలు, 15 పోలింగ్ కేంద్రాలు ఉంటే.. ఆ ఆరు పంచాయితీల్లో భద్రత పేరుతో 700 మంది పోలీసులను పెట్టారు. ప్రజలకు భద్రత కోసం కాదు. కేవలం వారిని భయపెట్టడం కోసమే అంత మంది పోలీసులు.ఉ.4 గం. కల్లా ఇతర గ్రామాల నుంచి వచ్చిన వారు ఆయా గ్రామాల్లో మకాం వేశారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఒక్కో బూత్‌కు దాదాపు 400 మంది పాగా వేశారు.పోలీసుల సమక్షంలోనే అదంతా జరిగింది. వారే ప్రోత్సహించారు.పచ్చ చొక్కాలు వేసుకున్న పోలీసులు, బయటి నుంచి వారు అంతా కలిపి దాదాపు 7 వేల మంది. అందరూ కుమ్మక్కయ్యారు. అంటే ఒక్కో ఓటరుకు బయటి నుంచి ఒక్కో రౌడీ. ఈ నేపథ్యంలో ఈ ఎన్నికలు స్వే చ్ఛగా జరిగాయా?ఇంకా ఇతర నియోజకవర్గాలు, మండలాల నుంచి వచ్చిన వారు ఎవరనేది ఈ ఫోటోల్లో చూడండి. అంటూ..దొంగ ఓట్లు వేస్తున్న వారి ఫోటోలు చూపుతూ ఆ వివరాలు తెలిపారు. ఇక్కడ కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ సమక్షంలోనే వారు దొంగఓట్లు వేశారు. ఆ వేసింది, జమ్మలమడుగుకు చెందిన టీడీపీ కార్యకర్తలు. ఇక్కడ మరో ఆశ్చర్య కరమైన విషయం ఏమిటంటే.. ఈరోజు రీపోలింగ్‌లో కూడా దొంగ ఓట్లు వేస్తున్నారంటూ.. ఆ ఫోటోలు కూడా చూపారు.పోలింగ్ బూత్‌ల్లో వైయస్సార్‌సీపీ ఏజెంట్లు లేరు. యథేచ్ఛగా దొంగ ఓట్లు వేస్తున్నారు. మా పార్టీ వారు కేవలం 5గురు కలిసి వెళ్లినా, పోలీసులు తరిమి తరిమి కొడుతున్నారు. మహిళలనూ వదలకుండా కొట్టారు. అదే టీడీపీ వారు వందల మంది షామియానాలు వేసి, అక్కడే భోజనాలు చేస్తున్నా, పోలీసులు పట్టించుకోవడం లేదు.ఈ జడ్పీటీసీ ఉప ఎన్నికల కోసం పోలీసులను ఏరికోరి నియమించుకున్నారు. తమకు కావాల్సినవారిని నియమించారు.ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చూడాల్సింది పోయి, వారు ఏకంగా పచ్చ చొక్కా వేసుకుని పనిచేశారు అని చెప్పడానికి.. డీఐజీ కోయ ప్రవీణ్. టీడీపీ మాజీ ఎంపీ గరికపాటి మోహన్‌రావుకు సమీప బంధువు. వరసకు అల్లుడు అవుతాడు. ఆయన ఆధ్వర్యంలో ఎన్నికలు జరిపారు.పచ్చ చొక్కా వేసుకుని మొన్నరాత్రి నుంచే పులివెందులలో మకాం వేసి, ఎన్నికలు జరిపారు. ఏ డీఎస్పీ, సీఐ, ఎస్ఐ ఎక్కడ ఉండాలనేది నిర్ధారించి, అన్ని అక్రమాలు చేశారు. అలా తమకు కావాల్సిన వారిని తీసుకొస్తున్నారు. పనులు చేయిస్తున్నారు. దోచుకుంటున్నారు. మాఫియా లీడర్ డీఐజీ. లిక్కర్ బెల్టు షాపులు. ఇసుక, మట్టి, లాటరైట్, సిలికా తవ్వకాలు. పేకాట క్లబ్‌లు. నియోజకవర్గంలో ఏ పరిశ్రమ నడవాలన్నా బెదిరించి వసూళ్లు. సీఐల ఆధ్వర్యంలో వసూళ్లు. ఎమ్మెల్యేకు ఇంత. చినబాబుకు ఇంత. పెద్దాయనకు ఇంత అని వసూలు చేస్తున్నారు.డీఐజీ కోయ ప్రవీణ్ పర్యవేక్షణలో అన్ని అక్రమాలతో జరిగింది ఎన్నికలేనా? ఎందుకు ఈ ఈ ఎన్నికలు జరపడం?అని ప్రశ్నిస్తూ.. ఇంకా కొన్ని వీడియోలు చూపారు.ఉ.4 గం. నుంచే బూత్‌ల ఆక్రమణ.పులివెందుల టౌన్‌లో ఉన్న ఎంపీ అవినాష్‌రెడ్డి అక్రమ అరెస్ట్. నిజానికి అక్కడ ఎన్నిక లేదు. అయినా తెల్లవారుజామున అరెస్టు చేశారు.మొట్నూతలపల్లికి 2 కి.మీ ముందే వాహనాలు ఆపి, ఓటర్లను అడ్డగించారు. ఎర్రపల్లిలో తమను ఓట్లు వేయనీయలేదన్న మహిళలు.కనంపల్లి సర్పంచ్ రామాంజనేయులు ఇంటికి వెళ్లి, మంచంపై రైఫిల్ పెట్టి బెదిరించిన పోలీసులు. ఎర్రపల్లిలో రిగ్గింగ్‌కు వెళ్తున్న టీడీపీ కార్యకర్తలకు పోలీసులు స్వాగతం.కనంపల్లిలో రిగ్గింగ్ జరిగిందని మహిళల ఆగ్రహం. బిటెక్ రవి తమ్ముడు భరత్ బెదిరింపు. కనంపల్లెలో పోలీసుల కాళ్లు పట్టుకున్న మహిళలు. తమను ఓటు వేయనీయాలంటూ వేడుకోలు. పులివెందుల జడ్పీటీసీ అభ్యర్థి హేమంత్‌రెడ్డిని బయటకు రానివ్వలేదు.ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారంటున్న ఓటర్లు (ఒంటిమిట్ట).ఎన్నిక రూరల్‌లో జరుగు తుంటే, పులివెందులలో ఉన్న ఎమ్మెల్యే ఆఫీస్‌కు డీఐజీ కోయ ప్రవీణ్ వెళ్లి చేసిన హడావిడి. అప్పుడు అక్కడ ఎంపీ అవినాష్‌రెడ్డి ఉన్నాడు.'కాల్చి పారేస్తానా కొడకా' అంటూ బెదిరించిన డీఎస్పీ మురళీ. ఇక మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి. (రాయచోటి ఎమ్మెల్యే)ఒంటిమిట్ట మండలం చిన్న కొత్తపల్లిలో పోలింగ్ సెంటర్‌లో దౌర్జన్యం. వైయస్సార్‌సీపీ కార్యకర్త (ఏజెంట్) పై దాడి.చంద్రబాబు నీవు నిజంగా మంచి చేశావనుకుంటే, ప్రజలు ఓటు వేస్తారనుకుంటే, ఎందుకీ అక్రమాలు. వారు ఓటు వేయరు కాబట్టే, ఇవన్నీ చేస్తున్నావు. ప్రజలకు మంచి చేస్తే, ప్రజలు గుర్తు పెట్టుకుంటారు. ఆదరిస్తారు.ఇలాంటి చర్యలు తాత్కాలికంగా ప్రయోజనాలు కలగొచ్చు. కానీ మూడున్నర ఏళ్ల తర్వాత ప్రజలు తగిన బుద్ధి చెబుతారు. మీకు కనీసం డిపాజిట్లు కూడా రావు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించే వారికి విన్నపం. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోకపోతే, అది చేజారిపోతే, నక్సలిజమ్ అక్కడే పుడుతుంది. ఒక ప్రమాదకర పరిస్థితికి బీజం వేస్తున్నారు. ఇప్పటికైనా ఈ ఎన్నికలు రద్దు చేయండి. కేంద్ర బలగాల ఆధ్వర్యంలో ఎన్నికలు జరపండి. మీరు దౌర్భాగ్య పని చేస్తున్నారు. తప్పుడు విధానానికి బీజాలు వేస్తున్నారు. అవే రేపు వృక్షాలు అవుతాయి. మీరు చేస్తున్న తప్పుడు పనులు మీకు చుట్టుకుంటాయి. మీకు ఇవే ఆఖరి ఎన్నికలు కావొచ్చు. ఇప్పటికైనా మార్పు తెచ్చుకో. ప్రజాస్వామ్యాన్ని కాపాడు. ఇలా ఎన్నికలు జరిపితే.. అసలు ఎన్నికలు ఎందుకు? అంత దౌర్జన్యం చేస్తూ, ఎన్నికలు నిర్వహించడం ఎందుకు? రాష్ట్ర ఎన్నికల సంఘం ఎస్‌ఈసీ డమ్మీ కంటే దారుణంగా ఉంది. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సి ఉన్నా, దిగజారిపోయారు. న్యాయపోరాటం చేస్తాం. కోర్టులో దావా వేస్తాం. అన్ని ఆధారాలతో పిటిషన్ వేస్తాం.కేంద్ర బలగాల ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలి. అదే మా డిమాండ్.రాహుల్‌తో జాయిన్ అవుతారన్న ప్రశ్నకు సమాధానం చెబుతూ దానికి అర్థం ఏమిటి? మాకు జరిగిన అన్యాయాన్ని ఆనాడే ఎన్నికల సంఘానికి నివేదించాం. పోలింగ్ ముగిశాక, కౌంటింగ్ నాటికి 12.5 శాతం (దాదాపు 45 లక్షల ఓట్లు) పెరిగాయి. అవన్నీ నాడు ఎన్నికల సంఘానికి వివరించాం. కానీ, చివరగా ఏం జరిగింది? మరి ఇదే రాహుల్‌గాంధీ ఆంధ్ర గురించి ఎందుకు మాట్లాడడం లేదు? ఎందుకంటే, చంద్రబాబుతో జత కట్టాడు. ఎందుకంటే.. రేవంత్‌రెడ్డి ద్వారా చంద్రబాబుతో రాహుల్ హాట్‌లైన్‌లో టచ్‌లో ఉన్నారు. ఏపీ కాంగ్రెస్ ఇంఛార్జ్ మాణిక్యం ఠాగూర్ ఏనాడూ చంద్రబాబు గురించి మాట్లాడరు? ఎంతసేపూ నాపై విమర్శలు తప్ప. నిజానికి ఈవీఎంల అవకతవకలు స్టేట్‌లో అత్యధికం. కానీ, రాహుల్ మాట్లాడడు.ఎందుకంటే రేవంత్, రాహుల్, చంద్రబాబుది హాట్‌లైన్ లింక్. ఇక్కడ ఎంత అవినీతి జరుగుతున్నా, విచ్చలవిడిగా మద్యం షాప్‌లు, బెల్టు షాప్‌లు కనిపిస్తున్నా కనీసం మాట్లాడారా? ప్రస్తావించారా?ఎక్కడ పడితే అక్కడ అవినీతి. ఇసుక, మట్టి. దేన్నీ వదలడం లేదు. యథేచ్ఛగా దోచుకుంటున్నారు.అమరావతిలో నిర్మాణ వ్యయం చదరపు అడుగుకు రూ.10 వేలు ఖర్చు. చెన్నై, బెంగళూరులో కూడా అంత వ్యయం లేదు. మరి అది స్కామ్ కాదా?లూలూ గ్రూప్‌నకు ఖరీదైన భూమి. అవన్నీ కళ్లకు కనిపిస్తున్నా, కాంగ్రెస్ మాత్రం చంద్రబాబు గురించి మాట్లాడర"నివైయస్ జగన్ గుర్తు చేశారు.

## అమరావతిలో మరో ఐటీ కంపెనీ 'బాన్‌బ్లాక్ టెక్నాలజీ' ప్రారంభం

మొదటిపేజీ తరువాయి

ఆహార రంగాల్లో సేవలందించనున్నట్లు తెలిపారు.త్వరలోనే బాన్‌బ్లాక్ టెక్నాలజీస్ ఆధ్వ ర్యంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను సైతం ఏర్పాటు చేయనున్నట్లు సీఈవో స్పష్టం చేశారు. వినూత్న ఆవిష్కరణలకు చిరునా మాగా మారిన బ్లాక్ చైన్ కంపెనీలలో బాన్ బ్లాక్ సంస్థ మొదటి పది సంస్థల్లో ఒకటిగా నిలిచిందన్నారు. అమెరికాలో వేగంగా వృద్ధి సాధిస్తున్న బాన్‌బ్లాక్‌ను ఆంధ్రప్రదే శ్‌లోనూ విస్తరించడం గర్వంగా ఉందని సీఈవో గోవిం దరాజన్ తెలిపారు. తమ కస్టమర్లకు తక్కువ సమయంలో నాణ్యమైన సాఫ్ట్ వేర్ సేవలను ఎక్కువ ఖర్చులేకుండా అందిం చడమే తమ లక్ష్యమన్నారు. పది మంది కూ ర్చునే విధంగా బోర్డు రూమ్, చర్చలు, సమావేశాలకు మరో పెద్ద గది, ఇద్దరు మేనేజర్లు కూర్చునే విధంగా క్యాబిన్లు, 60 వర్క్ స్టేషన్లు, ఒక సెక్యూర్ సర్వర్ రూమ్, ఉద్యోగుల సౌకర్యార్థం రిసెప్షన్, ప్రైవేట్ ప్యాంట్రీ వంటి వసతులతో కార్యాలయాన్ని తీర్చిదిద్దామని సీఈవో తెలిపారు. సంస్థ ఏర్పాటులో ప్రభుత్వ సహకారం, ప్రోత్సాహం మరువలేనివన్నారు. ఈ కంపెనీ ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బ్లాక్ చైన్, ఐఓటీ ప్రాజెక్టుల విషయంలో కస్టమర్లకు సంతృప్తికర సేవలందిస్తామన్నారు. స్త్రీ శక్తి పథకం ప్రారంభం సందర్భంగా బాన్‌బ్లాక్ పైలట్ ప్రాజెక్ట్ స్త్రీ శక్తి పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆగస్ట్ 15వ తేదీన ప్రారంభిస్తున్న సందర్భంగా బాన్‌బ్లాక్ టెక్నాలజీస్ రూపొందించిన 'స్పాట్ బస్ ఐవోటీ డివైజ్'ను పైలట్ ప్రాజెక్టు కింద ఆర్టీసీ బస్సుల్లో అమరుస్తున్నట్లు సీఈవో గోవిందరాజన్ వెల్లడించారు. విజయవాడ, గుంటూరు, కాకినాడ, విశాఖపట్నం, తిరుపతి ప్రాం తాల్లో ముఖ్య మంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవ న్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, హోంమంత్రి వంగల పూడి అనిత, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చేతులమీదుగా ప్రారంభించే బస్సుల్లో ఈ డివైజ్ లు పని చేయను న్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ పరికరాల ద్వారా ఆర్టీసీ బస్ కదలికలను ప్రత్యేకంగా అమర్చిన 360 డిగ్రీల కెమెరా ద్వారా రియల్ టైమ్ లో పర్యవేక్షణకు ఆ డివైజ్ లు ఉపయోగపడతాయన్నారు. నిఘా, అత్యవసర సేవలు, భద్రత, బస్సు నిర్వ హణకు అవసరమైన డేటా మేనేజ్ మెంట్ విషయంలో పరికరాలు సహకారిస్తాయన్నారు. మహిళా సాధికారత, ప్రజా సేవకు సంబంధించిన ప్రభుత్వ కార్యక్ర మంలో ఏఐ ఆధారిత సేవలం దించి రాష్ట్ర ఆవిష్కరణలలో కీలకమవుతామన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్దేశించుకున్న స్వర్ణాంధ్ర విజన్-2047 లక్ష్యంలో తామూ భాగస్వా మ్యమవుతున్నందుకు గర్వంగా ఉందని సీఈవో గోవిందరాజన్ వెల్లడించారు. ఐటీ రంగం సహా అన్ని రంగాల్లో పెట్టుబడులకు అవకాశాలున్న ఏపీకి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వృద్ధి సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో బాన్‌బ్లక్ సంస్థకు చెందిన కార్పొరేట్ సర్వీసెస్ డైరెక్టర్ జమునాదేవి దయానిధి, పబ్లిక్ బిజినెస్ యూనిట్ డైరెక్టర్ సాయిరాం మత్తి పాల్గొన్నారు.

## ర్యాగింగ్ కు యువత దూరంగా ఉండాలి - ర్యాగింగ్ రహితంగా ఏయును నిలపాలి

### - ర్యాగింగ్ నిషేధంపై అవగాహన కల్పిస్తూ విద్యార్థుల ర్యాలీ

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



యువత ర్యాగింగ్ కు దూరంగా ఉండాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య జి.పి రాజశేఖర్ సూచించారు. ఈరోజు ఉదయం ఏయు పరిపాలన భవనం నుంచి ఇంజనీరింగ్ కళాశాల వరకు నిర్వహించిన ర్యాగింగ్ నిషేధంపై అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఉద్దేశించి వి.సి ఆచార్య జి.పి రాజశేఖర్ మాట్లాడుతూ ర్యాగింగ్ ఒక పాల్పడితే తీవ్ర పరిణామాలను, శిక్షలను ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. యువత సామరస్యంగా మెలగాలని సూచించారు . ఎవరు రాకింగ్ కి పాల్పడవద్దని, తమ పూర్తి సమయాన్ని జ్ఞానాన్ని పొందడానికి వెచ్చించాలని సూచించారు.ర్యాగింగ్ కు పాల్పడకుండా విద్యార్థులు తగిన అవగాహన, చైతన్యాన్ని పెంపొందించాలని సూచించారు.కార్యక్రమంలో ఏయూ రెక్టర్ ఆచార్య ఎన్. కిషోర్ బాబు, రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయరావు, ప్రిన్సిపాల్ కె. సీతామాణిక్యం, ఆచార్య జి. గిరిజ శంకర్, విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య ఎస్.హరినాథ్, అసోసియేట్ డీన్ ఆచార్య ఎ. మేరీ సౌజన్య, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డి. సింహాచలం, ఎన్.సి.సి సమన్వయకర్త ఆచార్య ఎస్.ఎం.యుగంధర్ తదితరులు పాల్గొన్నారు. ర్యాగింగ్ నిషేధంపై అవగాహన కల్పిస్తూ ఏయూ పరిపాలన భవనం నుంచి విద్యార్థులు భారీ ర్యాలీ గా ఏ.యూ ఇంజనీరింగ్ కళాశాలకు వరకు వెళ్లారు. ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులతో కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జీ శశిభూషణరావు, నోడల్ ఆఫీసర్ ఆచార్య వజీర్ మహమ్మద్, ఆచార్య ప్రసాద్ పాల్గొన్నారు.

## కుటుంబ నిరాదరణకు గురైన వృద్ధులను లయోల హోమ్ కి తరలించి శాశ్వత వసతి కల్పించిన డాక్టర్ కందుల

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



సాటివారికి సహాయం చేయడంలో విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు ఎప్పుడూ ముందు ఉంటారు.తనను సహాయం అడిగిన వారికి మాత్రమే కాదు, ప్రతి గడపగడపకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని మరీ తన సహాయాన్ని అందజేస్తూ ఉంటారు.
ప్రజలు కూడా అతనిని తమ కుటుంబంలో పెద్దకొడుకుగా భావిస్తూ ఉంటారు.ప్రజల కష్టాన్ని తన కష్టంగా భావించి వారి సమస్యల పరిష్కారానికి ఎంతవరకైనా వెళ్తారు డాక్టర్ కందులు నాగరాజు.ఈ క్రమంలోనే కుటుంబ సభ్యుల నిరాదరణకు గురైన వృద్ధులనులయోలా హోం తరలించి వారికి శాశ్వత వసతి కల్పించారు.సాటివారికి సహాయం చేయడం అనేది తన బాధ్యతగా భావించారు.సేవే దైవంగా భావించి పలు సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు డాక్టర్ కందుల నాగరాజు వెల్లడించారు.బి.నాగరాజు (70), బి.నరేందర్ (56) వీరిద్దరూ ఎవరూ లేని అనాధలని చెప్పారు. వీరిని ఏయూటిడి సిబ్బంది రైల్వే స్టేషన్లో రెస్క్యూ చేసి తీసుకురావడం జరిగిందని వెల్లడించారు. కె.సూర్యనారాయణ (65), ఎమ్.కృష్ణ (70) వీరిని కుటుంబ సభ్యులు రోడ్డన పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు.వీరు నలుగురు ఒకటిన్నర సంవత్సరం నుండి భీంనగర్, టి.యస్.ఆర్ కాంప్లెక్స్ షెల్టర్లలో ఉంచి వసతి సౌకర్యాలు కల్పించడం జరిగిందని అన్నారు. పలుమార్లు వైద్య సదుపాయం అందించినప్పటికీ ఆరోగ్యం సహకరించక మంచాన పడ్డారని తెలిపారు. వీరిని లయోలా హొంకి తరలించి శాశ్వత వసతి కల్పించడం జరిగిందని పేర్కొన్నారు.ఈ తరలింపులో సంస్థ కార్యదర్శి ప్రగడ వాసు, షెల్టర్ మేనేజర్ జ్యోతిర్మయి, అలాగే సిపిఐ బుజ్జి, బాబులు,సీను పాల్గొన్నారని తెలిపారు.

## భారత్‌పై ట్రంప్ సుంకాలు విధింపుపై కార్మిక, ప్రజాసంఘాల నిరసన

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి




అమెరికాలో భారత్ దిగుమతులపై డొనాల్డ్ ట్రంప్ 50శాతం సుంకాలను విధించడాన్ని తక్షణమే ఎత్తివేయాలని, దేశ ప్రధాని మౌనం వీడాలని విశాఖ కార్మిక, ప్రజాసంఘాలు నాయకులు డిమాండ్ చేసారు. బుధవారం జగదాంబ సెంటర్‌లో కార్మికసంఘాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎం.మన్మధరావులు మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రపంచంలో అన్ని దేశాల కంటే అధికంగా భారత్‌పై సుంకాలు వేస్తున్నా కేంద్రంలో మోడీ ప్రభుత్వం వ్యతిరేకించకపోవడాన్ని ఖండిరచారు. ట్రంప్ స్నేహితుడు అని గొప్పలు చెప్పుకుంటున్న మోడీ నేడు భారత్‌ను అమెరికాకు తాకట్టుపెట్టడాన్ని దుయ్యపట్టారు. ట్రంప్ తీసుకున్న నిర్ణయం వలన 2025%-%26లో అమెరికాకు భారతీయ వస్తువుల ఎగుమతులు 30శాతం పతనం అవుతాయి. ప్రధానంగా వస్త్రాలు, రత్నాలు, ఆభరణాలు, సముద్ర ఉత్పత్తులు, ఆక్వా, తోలు, పాదరక్షలు, రసాయనాలు, ఎలక్ట్రికల్, మెకానికల్ మెషినరీ తదితర రంగాలపై దీని ప్రభావం పడుతుందన్నారు. ఈ సుంకాలను ట్రంప్ వెనక్కు తీసుకునే విధంగా భారత ప్రభుత్వం వత్తిడి తెచ్చేలా కార్మిక, ప్రజాసంఘాలు క్యాంపెయిన్ చేపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు విశాఖ జిల్లా అధ్యక్షులు కె.ఎం.శ్రీనివాస్, ఎఐటియుసి జిల్లా సహాయకార్యదర్శి ఎస్.కె.రెహ్మాన్, సిఎఫ్‌టియుఐ అఖిల భారత అధ్యక్షులు కనకరావు, ఎఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి దేవా, ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు కె.కుమారి, డివైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు యు.ఎస్.ఎన్.రాజు, సిఐటియు నాయకులు బి.జగన్, ఎం.సుబ్బారావు, పి.వెంకటరావు తదితరలు పాల్గొన్నారు.

## మండపేట పట్టణ బీజేపీ అధ్యక్షులు నాళం ఫణిప్రకాష్ ఆధ్వర్యంలో... జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ అధ్యక్షతన తిరంగ ర్యాలి....

ప్రజా భూమి ప్రతినిధి
మండపేట




మండపేటలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండపేట కలువపువ్వు సెంటర్ నుండి బస్ స్టాండ్ వరకు మండపేట పట్టణ అధ్యక్షులు నాళం ఫణిప్రకాష్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ అధ్యక్షతన ఈ ర్యాలిని నిర్వహించరు.ఈ ర్యాలి ముఖ్య ఉద్దేశ్యం ఆనాడు దేశాన్ని కాంగ్రెస్ పార్టీ వారు మన దేశాన్ని, రాష్ట్రన్ని అడ్డగోలు విభజించినారు. కాంగ్రెస్ నాయకులు ఈ అడ్డగోలు విభజన వలన మన దేశం ఎంతో కోల్పోయిందని అలాగే ఆడపడుచులకు అన్యాయం జరిగితే ఆపరేషన్ సింధూర్తో శత్రువులకు బుద్ధిచెప్పామని, అలాగే మనదేశాన్ని ప్రపంచంలోనే 3వ అగ్రగామి దేశంగా నిలిపిన గనత ఒక్క బి.జె.పి.కే సాధ్యమని అలాగే మేమంతా ఒక్కటే దేశంలోని తారతమ్య బేదాలు లేకుండా కలసి మెలసి ఉంటామని చాటిచెప్పటానికి అలాగే మన స్వాతంత్రం వచ్చి 78 సంత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ప్రతి ఇంటి మన త్రివర్ణ పతాకంపెట్టాలని దాని ద్వారా ప్రజలు తమ దేశభక్తిని నిరూపించుకోవాలని తెలియ చెప్పెదే ఈ త్రిరంగ ర్యాలి ముఖ్య ఉద్దేశం ప్రజలలో ఈ అవగాహన కల్పించడం కోసం భారతీయ జనతా పార్టీ నాయకులు ర్యాలి చేపట్టారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు దేవి, జిల్లా కార్యవర్గ సభ్యులు తుమలపల్లి సూర్యనారాయణ, రాయివీర్రాజు, నియోజకవర్గ కన్వీనర్ కోటిపల్లి సాయిరామ్, సీనియర్ నాయకులు కోన సత్యనారాయణ, పట్టణ నాయకులు పందిరి వీర్రాజు, కోటిపల్లి కృష్ణమాచార్యులు, వెత్సా దుర్గా ప్రసాద్, కంకటాల మురళీ కృష్ణ, పాలిక రమణ, మద్దుల సుబ్బారావు, ముల్లువలస రాజశేఖర్ తదితర నాయకులు, ఆదిత్యా విద్యాసంస్థ విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు, వరదల దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలి...

**- వర్షపు నీరు నిల్వ ఉండకుండా నిరంతరం పర్యవేక్షణ చేయండి...**
**- నదీ పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తున్నాం..**
**- సమస్యల సత్వర పరిష్కారానికి 91549 70454తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు...**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తుండటంతో పాటు పై నుంచి కృష్ణానదికి భారీగా వరద నీరు చేరుతున్న నేపథ్యంలో బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, మున్సిపల్ కమిషనర్ హెచ్‌ఎం ధ్యానచంద్ర తో కలసి నగరంలో సుడిగాలి పర్యటన చేశారు.ఉదయం 6 గంటల నుండి పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్, నిర్మలా కాన్వెంట్ రోడ్, గుణదల సెయింట్ జోన్స్ స్కూల్ ఈఎస్ఐ రోడ్, దేవీనగర్, మధ్యకట్ట తదితర ప్రాంతాలలో పర్యటిస్తూ అధికారులకు సూచనలు ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీరాజ్, మునిసిపల్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రానున్న రెండు మూడు రోజుల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్థాయని వాతావరణ శాఖ సూచించిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పులిచింతల, మున్నేరు, క్యాచ్‌మెంట్ ప్రాంతాల ద్వారా కృష్ణాకు వరదనీరు పోటెత్తే అవకాశం ఉందని... రానున్న రోజుల్లో క్రమంగా 5 లక్షల క్యూసెక్కులకు పెరిగే అవకాశం ఉందన్నారు. గ్రామ, వార్డు సచివాలయం యూనిట్‌గా



24 గంటలు ప్రత్యేక వరద పర్యవేక్షణ బృందాల ఏర్పాటు చేస్తున్నామన్నారు.
వరద ప్రభావిత ప్రాంతాల్లో వరద హెచ్చరికల బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. వరద సంబంధించి ఎప్పటికప్పుడు పరిస్థితిని పరీవాహక గ్రామాల ప్రజలకు మైక్, టామ్ టామ్ ద్వారా తెలియజేయాలన్నారు. 91549 70454 నంబరుతో కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని బుడమేరుకు వరదలంటూ వచ్చే వదంతులను నమ్మవద్దని ప్రచార మాధ్యమాల ద్వారా ప్రచారం చేయాలన్నారు. స్థానికంగా కురిసిన వర్షాల వల్ల అక్కడక్కడా నీళ్లు ఉన్నాయే తప్ప ప్రస్తుతం వరద ముప్పు లేదన్నారు బుడమేరు రెగ్యులేటర్ వద్ద నిరంతర పర్యవేక్షణకు బృందాల ఏర్పాటు చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఇబ్రహీంపట్నం మండలం చినలంక, పెదలంక ప్రాంతాల్లోనూ అప్రమత్తంగా ఉండాలన్నారు మున్నేరుతో పాటు పులివాగు వంటి వివిధ వాగుల్లో ప్రవాహాలపై అధికారులు నిరంతర పర్యవేక్షణతో పాటు ముందు జాగ్రత్తగా లోతట్టు ప్రాంతాలను పునరావాస శిబిరాలతో మ్యాపింగ్ చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కొండ ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండేలా అప్రమత్తం చేయాలని కార్పొరేషన్ అధికారులకు కలెక్టర్ లక్ష్మీశ సూచించారు జిల్లా కలెక్టర్ పర్యటనలో నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ ఎం, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు, చీఫ్ సిటీ ప్లానర్ కె.సంజయ్ రత్నకుమార్, జోనల్ కమిషనర్ కె.ప్రభుదాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆక్వాకల్చర్ రంగాన్ని ప్రపంచ స్థాయిలో నిలుపుతాం

**ఆక్వా రైతుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుంది**
**రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధ్యక్షతన సచివాలయంలో ఆక్వాకల్చర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ తొలి సమావేశం నిర్వహణ**
**మత్స్యరంగ అభివృద్ధి, సుస్థిరమైన ఆక్వాకల్చర్, రైతుల ఆదాయ పెంపు, దేశీయ మార్కెట్ బలోపేతం వంటి లక్ష్యాలకు తోడ్పాటు**
**సుంకాల భారంపై సీఎం చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నారు**
**చికెన్ వ్యర్థాలను చేపల చెరువులకు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తీవ్రంగా హెచ్చరించిన మంత్రి అచ్చెన్నాయుడు**

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

రాష్ట్ర ఆక్వాకల్చర్ రంగాన్నిఅంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసి, ప్రపంచ స్థాయిలో నిలుపుతామని వ్యవసాయం, సహకారం, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమలు మరియు మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. బుధవారం వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర ఆక్వాకల్చర్ అభివృద్ధి సంస్థ (%ఘూఖాఱూ%) ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం మంత్రి అధ్యక్షతన జరిగింది. రాష్ట్రంలోని మత్స్య సంపద, ఉత్పత్తి నాణ్యత, ఎగుమతి అవకాశాలు, మరియు రైతుల ఆదాయాన్ని పెంచే విధానాలపై సమగ్రంగా అధికారులతో చర్చించారు. రాష్ట్రంలో అక్వాకల్చర్ అభివృద్ధికి సంబంధించి కీలక అంశాలపై చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ మత్స్యశాఖలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పర్యావరణ అనుకూల పద్ధతులు, శాస్త్రీయ విధానాల వినియోగం ద్వారా ఉత్పత్తి పెంపుతో పాటు, అంతర్జాతీయ మార్కెట్‌లో ఆంధ్రప్రదేశ్ స్థాయిని మరింత బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర మత్స్యకారులు, ఆక్వా రైతులు, పరిశ్రమకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, పర్యావరణం మరియు ప్రజారోగ్యం రక్షణ ప్రథమ కర్తవ్యమని, రైతుల సంక్షేమం, ఎగుమతుల ప్రోత్సాహం, కొత్త ఉపాధి అవకాశాల దిశగా రాష్ట్రానికి మైలురాయిగా నిలుస్తాయని మంత్రి స్పష్టం చేశారు.
అక్వాకల్చర్ లైసెన్స్ ప్రక్రియ సరళీకరణ
ఁతులు ఇకపై APSADA చట్టం కింద తమ ఆక్వా చెరువులను ఆన్లైన్లో సులభంగా నమోదు చేసుకోవచ్చని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ విధానం ద్వారా లైసెన్స్ పొందే ప్రక్రియ మరింత వేగవంతం అవుతుందని అన్నారు. ప్రభుత్వ ప్రయోజన పథకాలు పొందడానికి ప్రతి అక్వాకల్చర్ రైతు తమ చెరువులను తప్పనిసరిగా నమోదు



చేసుకోవాలని సూచించారు. సముద్ర ఆహార ఎగుమతుల నాణ్యతను, ట్రేసబిలిటీని మెరుగుపరచడంలో ఇది ముఖ్యపాత్ర పోషిస్తుందని తెలిపారు. డి-పట్టా, అసైన్, CJFS భూములపై చేపల పెంపకం చేస్తున్న రైతులకు APSADA చట్టం ప్రకారం సాగు ధ్రువీకరణ పత్రం ఇవ్వబడుతుందని తెలిపారు. దీని ద్వారా వారు ప్రభుత్వ పథకాలు మరియు ఆర్థిక సహాయం పొందే అవకాశం కలుగుతుందని తెలియజేశారు.
**పౌల్ట్రీ వ్యర్థాల వాడకం పై నిషేధం** కొన్ని ప్రాంతాల్లో పౌల్ట్రీ వ్యర్థాలను చేపల ఆహారంగా వాడుతున్నట్లు గుర్తించామని మంత్రి అన్నారు. ఇది ప్రజారోగ్యానికి హానికరంతో పాటు నీటి కాలుష్యం కావడంతో ఈ ప్రక్రియను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. రైతులు వెంటనే ఈ విధానాన్ని నిలిపివేయాలని ఆదేశించారు. చెరువుల యజమానులు చికెన్ వ్యర్థాలను చేపల ఆహారంగా వేసినట్లు రుజైవైతే వెంటనే వారి లైసెన్స్ లను రద్దు చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సముద్ర మరియు జలాశయ ఫిష్ కల్చర్ విధానాలకు ఆమోదంరాష్ట్రంలో మారికల్చర్ మరియు రిజర్వాయర్ కేజ్ కల్చర్ విధానాలకు కమిటీ ఆమోదం తెలిపింది. ప్రయోగాత్మకంగా సముద్ర తీరప్రాంతాలు మరియు జలాశయాల్లో చేపల పెంపకాన్ని ప్రోత్సహించి, మత్స్యకారులు మరియు మహిళా మత్స్యకారుల జీవనోపాధి మెరుగుపరచడమే లక్ష్యం. అనువైన 4%-%5 ప్రాంతాలను ఎంపిక చేసిన తీరప్రాంతాల్లో సముద్ర నాచు (%వాఘు-షవవస%) సాగును ప్రోత్సహించడం ద్వారా స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. భవిష్యత్ లో మరింత విస్తరించేందుకు చర్యలు తీసకుంటారు.
అమెరికా టారిఫ్ల ప్రభావం తగ్గించడానికి చర్యలు 2025 ఆగస్టు 27 నుండి భారతీయ రొయ్య ఎగుమతులపై అమెరికా విధిస్తున్న 50% టారిఫ్‌ల ప్రభావాన్ని తగ్గించేందుకు మంత్రి ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. %వీజుణూ% సహకారంతో దక్షిణ కొరియా, యూరోప్, యూకే, మిడిల్ ఈస్ట్, రష్యా, ఆఫ్రికా వంటి కొత్త మార్కెట్లను అన్వేషించాలని సూచించారు. యూకేతో కుదిరిన ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ (%ఖీుూ%) అవకాశాలను వినియోగించుకోవాలని అన్నారు. ఎగుమతిదారులు, ప్రాసెసర్లు విలువ ఆధారిత ఉత్పత్తులపై దృష్టి పెట్టాలన్నారు. ఆక్వా రైతులకు మేలు జరిగేలా అధిక సుంకాల వ్యవహారంపై సీఎం చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు చేస్తున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రాన్ ప్రొడ్యూసర్స్ కోఆర్డినేషన్ కమిటీ ని కంపెనీ చట్టం కింద ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందులో %ఖీఖీూ%లు మరియు అక్వాకల్చర్ రంగంలోని ఇతర వ్యాపారులు సభ్యులుగా ఉంటారు. దేశీయ వినియోగాన్ని పెంచడానికి ఇది %చీజుజజ% మోడల్ తరహాలో పనిచేస్తుంది. ఈ సమావేశంలో %ఘూఖాఱూ% కో-వైస్ చైర్మన్ ఆనం వెంకట రమణా రెడ్డి, మత్స్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్, మత్స్య శాఖ కమిషనర్ రామ శంకర్ నాయిక్, ఇతర ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించండి

### విజయవాడ నగర పాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి

ప్రజాభుమి ప్రతినిధి,విజయవాడ:


లోతట్టు ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి బుధవారం నాడు ప్రధాన కార్యాలయంలో తమ చాంబర్లో విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కృష్ణానది బుడమేరు పరివాహక ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, నగరం లోని వరద ముంపు ప్రాంతాలలో నివసిస్తున్న వారి దగ్గరలోని పునరావాస కేంద్రాలకు చేర్చాలని, పునరావాస కేంద్రంలో ఉన్న ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వారికి అన్ని వసతులు కల్పించాలని మేయర్ అన్నారు. పడుతున్న వర్షాల దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ ఎటువంటి భయభ్రాంతులకు గురి అవ్వకుండా ఉండాలని, వరదల గురించి ఎటువంటి వదంతులు నమ్మవద్దని, విజయవాడ నగర పాలక సంస్థ ఎల్లప్పుడు ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు.

## చరిత్రలో నిలిచేలా కార్యక్రమాలు చేద్దాం- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపు

**- సారంగధర మెట్టపై కల్యాణ మండపం నిర్మాణం**

ప్రజాభుమి ప్రతినిది రాజమహేంద్రవరం

మనం చేసే పనులు, కార్యక్రమాలు చరిత్రలో నిలిచిపోయేలా ఉండాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పిలుపునిచ్చారు. సారంగధర మెట్టపై ఉన్న శ్రీ సారంగధేశ్వరస్వామి ఆలయానికి నూతనంగా నియమించినబడిన కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారోత్సవం బుధవారం జరిగింది. చైర్మన్ గా కెవీడీఎస్వీవి చౌదరి, డైరెక్టర్లుగా కొలచన వెంకట సూర్య నారాయణ, అజ్జరపు శ్యామలాదేవి, సూరంపూడి అప్పాజీ, పొన్నమాటి నాగమణి, దేగల మరియ్య, రేలంగి నాగేశ్వరరావు, కుమారి శాంతకుమారి, నూకల అచ్యుతరామయ్య, ప్రమాణస్వీకారం చేశారు. వారితో ఆలయ ఈఓ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ స్థానిక ప్రజలు వారి శుభకార్యాలు చేసుకునేందుకు వీలుగా ఒక కల్యాణ మండపాన్ని నిర్మించనున్నామని తెలిపారు. అందుకోసం తాము తమ భవాని చారిటబుల్ ట్రస్ట్ నుంచి రూ. 2.50 లక్షలు ఇవ్వనున్నట్టు తెలిపారు. అలాగే సారంగదేశ్వర స్వామి ఆలయానికి నూతనంగా చైర్మన్ గా నియమితులైన సాయి కుటుంబం రూ. 9 లక్షలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కాగా కూటమి



అధికారంలోకి రావడాన్ని కృషి చేసిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. రాజమండ్రి టీడీపీకి బలమైన నియోజకవర్గమన్నారు గతంలో ఎన్నడూ రాని మెజార్టీ వచ్చిందన్నారు. కూటమి విజయం కోసం కృషి చేసిన అందరికి న్యాయం చేయడం జరుగుతుందన్నారు. గతంలో మాదిరిగా కాకుండా ఎండోమెంట్ కమిటీలను ముందుగానే వేయడం జరుగుతొందన్నారు. ఆలయ పరిరక్షణకు కృషి చేస్తూ భక్తులకు మంచి సేవలు అందించాలని ఆలయ నూతన కమిటీ సభ్యులకు సూచించారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత నగరంలో గంజాయి, బ్లేడ్ లను బ్యాచ్ లను నియంత్రించినట్టు తెలిపారు. దేవాదాయ స్థలాల్లో ఉన్న వారికి ప్రభుత్వం త్వరలోనే తీపి కబురు చెప్పనుందన్నారు. నగరంలో అన్ని సమస్యలు తీరుస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, జనసేన పార్టీ నగర అధ్యక్షులు వై శ్రీను మాట్లాడుతూ వైకాపా రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా రాజమహేంద్రవరంలోనే ముందుగా దేవాలయాలకు కమిటీలు చేయడం జరుగుతోందని, ఆలయాల పవిత్రతను కాపాడాల ఆయా కమిటీలకు పిలుపునిచ్చారు. నగర టీడీపీ అధ్యక్షులు మజ్జి రాంబాబు అధ్యక్షతన, 47వ డివిజన్ టీడీపీ ఇంచార్జ్ బేసరి చిన్ని పర్యవేక్షణలో జరిగిన

## వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలి: జీవో ప్రతులను దగ్ధం

### అఖిల భారత ఐక్య రైతు సంఘం

ప్రజాభూమి, వేలేరుపాడు



వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం జీవో ప్రతులను దగ్ధం చేయటం జరిగింది. ఈ సందర్భంగా. నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని,2, ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ విరమించాలని, 3, రైతులు కవులు రైతులు యొక్క రుణాలు రద్దు చేయాలని, ట్రాక్టర్ల పై నిషేధం తొలగించాలని. పంటలు పండే భూములను కార్పోరేట్ కంపెనీలకు ఇవ్వరాదని. ఫ్రీ ఫెయిర్ విద్యుత్ స్మార్ట్ మేటర్ రద్దు చేయాలని. పోలవరం నిర్వాసితులకు మెరుగైన పునరావసం కల్పించాలని. ఉపాధి అవకాశాలు నూతన వ్యవసాయ మార్కెట్ చట్టం రద్దు చేయాలని, 6 ,సి ప్లస్ 50 ప్రకారం పంటల మద్దతు ధరల చట్టం చేయాలని. ఆదానికి అప్పగించిన ఎఫ్సీఐ గోడౌలన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని. ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర నాయకులు సిరికొండ రామారావు, గడ్డల ముత్యాలరావు ,జిల్లా నాయకులు కట్టడం వీరాస్వామి, కార్మిక సంఘం నాయకులు కరటం ముత్యాలరావు. మహిళా సంఘం నాయకులు కటం రత్తమ్మ, మడివి రంగమ్మ. యువజన సంఘం నాయకులు షేక్ హుస్సేన్, మడివి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## తిరంగ్ జెండా యాత్ర ప్రతి గ్రామంలో నిర్వహించాలి.

ప్రజా భూమి, కామవరపుకోట




తిరంగు జెండా యాత్ర ప్రతి గ్రామంలో నిర్వహించాలని బిజెపి మండల అధ్యక్షులు ఆర్ ఆర్ ఎస్ ఎల్ ఎన్ రాజు అన్నారు.ఏలూరు జిల్లా, చింతలపూడి నియోజకవర్గం కామవరపుకోట మండలం లోని కే ఎస్ రామవరం పంచాయతీ లో గల గద్దెవారిగూడెం ఎం పి యూ పి స్కూల్ నందు కామవరపుకోట మండల బీజేపీ అధ్యక్షులు ఎస్ ఆర్ ఆర్ ఎల్ ఎస్ ఎన్ రాజు ఆధ్వర్యంలో 70 మంది తో తిరంగా యాత్ర నిర్వహించారు. మండల అధ్యక్షులు ఎస్ ఆర్ ఆర్ ఎల్ ఎస్ ఎన్ రాజు స్కూల్ పిల్లలకు మరియు టీచర్స్కు జాతీయ జండాలువితరణ చేసారు.అనంతరం అందరికి మిఠాయిలు ఇచ్చి, 79 వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల బీజేపీ సీనియర్ నాయుకులు బాహుబలెంద్రుని రంగపతి రాజు , జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు బాహుబలెంద్రుని బాల వర్ది రాజు , బీజేపీ నాయకులు మురళి వర్మ , విశ్వాహిందూ పరిషత్ విజయవాడ ప్రాంతా కార్యదర్శి చెలికాని భాస్కర్ రావు , మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు చేకూర్తి సుబ్రహ్మణ్యం , మండల ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల లక్ష్మీపతి మరియు బీజేపీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు.

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా పరిషత్ చైర్మన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి.



బుధవారం నాడు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మ శ్రీ ప్రసాద్ తనిఖీ లో భాగంగా రోగులకు అందిస్తున్న సదుపాయాలు,ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రత, త్రాగునీటి వసతి మొదలైన అంశాలను సమీక్షించారు. ఆసుపత్రి నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన ఆమె మౌలిక సదుపాయాల అభివృద్ధిపై కూడా చర్చించారు.ఈ సందర్భంగా హాస్పిటల్ సూపరింటెండెంట్ ఎమ్ ఎస్ రాజు, బెడ్స్ కొరత ఉన్న విషయం, రోగుల వసతి కోసం పేషెంట్ షెడ్ అవసరం ఉందని వివరించారు.దీనిపై స్పందించిన చైర్‌పర్సన్, షెడ్ నిర్మాణానికి కావలసిన అంచనాలు సిద్ధం చేసి పంపవలసిందిగా సూచించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ఘంటా ప్రసాద్ రావు పాల్గొన్నారు.

## ఘనంగా శనీశ్వర స్వామి ఇరుముడి కార్యక్రమం

### విజయవాడ బయలుదేరిన స్వాములు.

ప్రజాభూమి, వేలేరుపాడు



మండలంలోని శ్రీ భవాని మల్లేశ్వర ఆలయంలో మాల ధారణ చేసిన శ్రీ శనీశ్వర స్వామి దీక్ష స్వాముల ఇరుముడి కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వాములు ప్రత్యేక వాహనాల్లో విజయవాడలోని శనీశ్వర స్వామి ఆలయానికి బయలుదేరి వెళ్లారు. జూలై 26న మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 30 మంది దీక్ష చేపట్టారు. 19 రోజులుగా పలు నియమాలతో ప్రత్యేక పూజలు చేపట్టి, దీక్ష పూర్తి చేసుకుని, ఇరుముడి సమర్పణకు విజయవాడలోని శ్రీ ప్రత్యేక శనీశ్వర స్వామి ఆలయంకు వెళ్లారు. గత 25 ఏళ్లుగా ఈ ప్రాంతంలో ఈ దీక్ష చేపడుతున్నట్లు స్వాములు తెలిపారు. ఈ దీక్ష తమకు ఎన్నో రకాల సత్ఫలితాలను ఇచ్చిందని పలువురు స్వాములు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి భక్తజనులు విరివిగా హాజరై స్వాముల నుంచి ఆశీర్వాదం పొందారు.

## అధిక వర్షాలతో అప్రమత్తంగా ఉండండి - ఎంపీ పుట్టా మహేష్ హెచ్చరిక

- వర్షాలతో అప్రమత్తంగా ఉండండి.
- అధికారులు సమన్వయంతో వ్యవహరించాలి.
- ఇబ్బందులు ఉన్నచోట వేగంగా సహాయ చర్యలు చేపట్టాలి.
- కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి.




అల్పపీడనం - వాయుగుండం ప్రభావంతో వచ్చే మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందనే వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏలూరు పార్లమెంటు సభ్యులు సూచించారు.భారీ వర్షాలు కురుస్తున్న పరిస్థితుల్లో, ఏలూరు జిల్లాకు కూడా అల్పపీడన ప్రభావంపై వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వితో ఢిల్లీ నుంచీ ఫోన్ లో మాట్లాడారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని, వాగులు వంకల నుంచి వచ్చే ఆకస్మిక వరద ప్రవాహాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ దిగువన ఉన్న ప్రాంతాలకు సమాచారం ఇవ్వాలని అధికారులకు సూచించారు.గండ్లు పడే ప్రమాదం ఉన్నచోట్ల గట్లు పటిష్ట పర్చాలనీ, రెవెన్యూ , పోలీసు, విద్యుత్తు , విపత్తు నిర్వహణ, వ్యవసాయం, జలవనరుల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీ పుట్టా మహేష్ కోరారు. అదే సమయంలో వర్షాల కారణంగా జ్వరాలు, అంటువ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు.అత్యవసర సమయంలో ఏలూరు ఎంపీ క్యాంపు కార్యాలయంను సంప్రదించాలని సూచించారు.ఏలూరు ఎంపీ క్యాంపు కార్యాలయం ఫోన్ నంబర్స్: 091 96181 94377, 091 98855 19299.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

### రాష్ట్ర సమాచార పౌర సంబంధాల, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి

### అర్హత ఉన్న ప్రతి ఒక్క రైతుకు అన్నదాత సుఖీభవ పథకం అందిస్తాం

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



రైతుల అభ్యున్నతి, వ్యవసాయ అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి పత్రికా ముకంగా తెలిపారు.రైతులకు ఉపయోగపడే విధంగా వ్యవసాయ శాఖ పనిచేయాలన్నారు.మంత్రి మాట్లాడుతూ రైతుల ఆదాయాన్ని పెంచేందుకు, పంట ఉత్పాదకతను మెరుగుపరచేందుకు, మార్కెట్ సౌకర్యాలను విస్తరించేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.రైతుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. ఇటీవలే రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేశామన్నారు.జిల్లాలో 1,60,968 మంది రైతులకు రూ.107.08 కోట్ల రూపాయలు అన్నదాత సుఖీభవ నిధులు జమ చేయడం జరుగుతుందని అన్నారు. పంటల పెట్టుబడి ఖర్చుల కోసం ఈ పథకం నగదు ఉపయోగపడ్డాయని రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఆనందం వ్యక్తం చేయటం సంతోషంగా ఉందన్నారు.నూజివీడు నియోజకవర్గంలో సుమారు,35,529 మంది రైతులకు గాను రూ.23.64 కోట్లు అన్నదాత సుఖీభవ నిధులు జమచేసామని అన్నారు.కూటమి ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం అని మంత్రి పేర్కొన్నారు. అర్హత కలిగి అన్నదాత సుఖీభవ అందని రైతులు స్థానికి అగ్రికల్చర్ అధికారులను సంప్రదించి తమ ఇబ్బందులు తెలియజేయాలన్నారు. ఏమైన సాంకేతిక ఇబ్బందుల ఉంటే వెంటనే పరిష్కరించి రైతులకు నిధులు మంజూరు చేయాలని అధికారులకు ఆదేశించిన మంత్రి.

## మాదకద్రవ్యాలను అరికట్టడం అందరి బాధ్యత..

### పాల్గొన్న ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి,జిల్లా ఎస్పీ కె.పి.ఎస్. కిషోర్

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి.





నషాముక్తి భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఏలూరు సి.ఆర్ రెడ్డి కాలేజీ గ్రౌండ్స్ లో జిల్లాయంత్రాంగం, ఎక్సైజ్ ఈగల్ టీం పోలీస్ సిబ్బంది సంయుక్తంగా నిర్వహించిన మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లాఎస్పీ కె.పి.ఎస్. కిషోర్, ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి), పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు, అధికారులు, తదితరులతో డ్రగ్స్ వద్దు బ్రో అనే నినాదంతో మాదకద్రవ్యాల వ్యతిరేక మాస్ ప్రతిజ్ఞను ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి) చేయించారు. అనంతరం డ్రగ్స్ వద్దు బ్రో, సే నోటు డ్రగ్స్ అనే నినాధాలతో కూడిన లోగోలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టడం అందరి బాధ్యతని పేర్కొన్నారు.నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం కింద జిల్లాలో 2023 ఆగస్టు 15న మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, వాక్ థాన్, ముఖ్యమైన శాఖల మధ్య క్రికెట్ పోటీలు గత రెండు సంవత్సరాల్లో నిర్వహించుకోవడం జరిగిందన్నారు.ఇందుకోసం రాష్ట్రస్థాయిలో 1972, నషా ముక్త్ భారత్ అభియాన్ టోల్ ఫ్రీ నెం. 14446, నాటుసారా నిరోధానికి 14405 నెంబర్లను ఏర్పాటు చేశారన్నారు. ఆ నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందిస్తే వెంటనే చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. అదే విధంగా మాదకద్రవ్యాల బారినపడిన వారిని వాటి నుండి విముక్తి చేసేందుకు డిఅడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా యువత మాదకద్రవ్యాల నిరోధానికి పెద్దఎత్తున సహకరించాలన్నారు.జిల్లా ఎస్పీ ప్రతాప్ శివకిషోర్ మాట్లాడుతూ యువతను మాదక ద్రవ్యాలకు అలవాటు చేస్తే ఆ దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని గ్రహించి పాకిస్తాన్ దేశాల పంజాబ్ రాష్ట్రాలకు మాదక ద్రవ్యాలను సరఫరా చేస్తూ యువతకు మాదకద్రవ్యాలు అలవాటు చేస్తున్నాయన్నార.విద్యార్థిని విద్యార్థులు మీరు నివసించే ప్రాంతాలలో మీరు చదువుకుంటున్నటు వంటి ప్రాంతాలలో ఎవరైనా మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన వారి యొక్క సమాచారాన్ని 1972 కి లేదా డయల్ 112 కు సమాచారాన్ని అందించాలని సమాచారం అందించిన వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.కార్యక్రమంలో ఏలూరు జిల్లా అదనపు ఎస్పి ఎన్. సూర్యచంద్రరావు ,డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, ఏలూరు డిఎస్పీ డి శ్రావణ్ కుమార్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆవులయ్య అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పాండు రంగారావు, ఈగల్ టీం ఆర్ ఎస్ ఐ ఉదయ భాస్కర్ ,విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడి బి. రామ్ కుమార్, సెట్ వెల్ సిఇఓ కె. ప్రభాకరరావు,ఎస్సీ కార్పోరేషన్ ఈడి ఎం. ముక్కంటి, ఎల్ డిఎం డి. నీలాద్రి, డిపివో కె. అనురాధ, డిసిహెచ్ఎస్ డా. పాల్ సతీష్ కుమార్, డిఎంహెచ్ఓ డా.పి.జె.అమృతం, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎన్. జితేంద్ర, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు, ఏలూరు 3 టౌన్ ఎస్ఐ రాంబాబు,ఎక్సైజ్ శాఖ ఎస్ఐ లు,జిల్లా అధికారులు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండలాలలో ప్రధాన సమస్యలను గుర్తించండి పోలవరం ఎమ్మెల్యే బాలరాజు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



పోలవరం నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ఉన్న సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని సమీక్షించేందుకు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆధ్వర్యంలో విస్తృత సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్ , ప్రతి మండలానికి చెందిన ఎంపీడీవోలు, జనసేన మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే మొదటగా ప్రతి మండల అధ్యక్షుడు, అధికారుల నుండి ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా ,గ్రామీణ రహదారి మరమ్మతులు మరియు కొత్త రోడ్ల నిర్మాణం తాగునీటి సరఫరా లోపాలు, పాత పైపులైన్ మార్పులువిద్యుత్ సరఫరాలో అంతరాయం నివారణప్రభుత్వ పాఠశాలల భవనాల మరమ్మతులు, బోధకుల లోపాలుగ్రామీణ ఆరోగ్య కేంద్రాలలో వైద్య సిబ్బంది, ఔషధాల లభ్యతరైతులకు నీటి వనరుల కల్పన, ఎరువుల మరియు విత్తనాల సరఫరాకూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధి సమగ్ర సమీక్షఈ అంశాలపై మండల అధికారులను తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రతి సమస్య పరిష్కారానికి గడువు విధించి, ప్రజలకు తక్షణ ఫలితాలు అందించాల్సిందిగా స్పష్టం చేశారు.ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ "మా కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేర్చుతుంది. గ్రామీణాభివృద్ధి, సంక్షేమం, ప్రజాసేవ మా మొదటి కర్తవ్యాలు. ప్రతి మండలంలో అభివృద్ధి పనులు వేగంగా పూర్తవ్వాలి. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే ప్రజలకు మెరుగైన ఫలితాలు అందుతాయి."ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తమ మండలాల్లో జరుగుతున్న పనుల వివరాలను, ఎదురవుతున్న అడ్డంకులను వివరించగా, ఎమ్మెల్యే వాటిని వెంటనే పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు.

## నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి సిపిఎం కృషి చేస్తుంది.

ప్రజాభూమి, విఆర్.పురం.




పోలవరం నిర్వాసితుల సమస్యలను డిల్లీ పార్లమెంట్ వరకు తీసుకుని వెళ్లి సమస్యల పరిష్కారానికి సిపిఎం కృషి చేస్తుందని, నిర్వాసితుల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ఈ నెల 16,17 తేదీలలో సిపియం పార్టీ జాతీయప్రధాన కార్యదర్శి కామ్రేడ్. ఎం ఏ బేబీ, రాజ్యసభ పక్షనేత ఎంపీ జాన్. బ్రిట్టాస్ లు ముంపు మండలాల్లో పర్యటిస్తారని, నిర్వాసితులందరూ ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపియం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు సున్నం.రాజులు కోరారు. బుధవారం నాడు రేఖపల్లి పార్టీ కార్యాలయంలో పూనెం.ప్రదీప్ కుమార్ అధ్యక్షతన జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ నిర్వాసితుల సమస్యలను గుర్తించి పరిష్కారం చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ప్రతి ఏడాది నిర్వాసితులు తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటూ ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని జీవనం సాగించుకునే పరిస్థితి ఎదుర్కొంటున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై చెబుతూ నిర్వాసితుల కు ఆర్ అండ్ ఆర్ పునరావాసం భూమికి నష్టపరిహారం ఉంద్రావాస కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించడంలో నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నాయని తెలిపారు. ఇప్పటికే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేక ఆందోళనలు చేపట్టడం జరిగిందని ఇకనుంచి నిర్వాసితుల సమస్యలను పార్లమెంట్లో ఒక చర్చనీయాంశంగా మాట్లాడేందుకు సిపిఎం భవిష్యత్తులో చేస్తదని అందుకే 16 17 వ తేదీన పార్టీ జాతీయ నాయకులు ప్రధాన కార్యదర్శి ఎం ఏ బేబీ ఎంపీ జాన్ బ్రిట్టస్ లు నిర్వాసితుల సమస్యలు అధ్యయనం చేయడం కోసం రానున్నారని నిర్వాసితులందరూ ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సోయం చినబాబు, కారం సుందరయ్య, పంకు సత్తిబాబు, కదల కొండారెడ్డి, వడ్లాది రమేష్, గుండెపుడి లక్ష్మణరావు, కమ్మ చిచ్చు సత్యనారాయణ, పులి బోజ్జి, కారం సత్తిబాబు, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు జిల్లా స్వతంత్ర దినోత్సవ వేడుకలకు రావికంపాడు, శ్రీనివాసపురం స్కౌట్స్ విద్యార్థులు ఎంపిక

### జిల్లా స్కౌట్స్ ట్రైనింగ్ మేనేజర్ - నాగేశ్వరరావు

ప్రజా భూమి, కామవరపుకోట



స్వతంత్ర దినోత్సవ వేడుకలకు శ్రీనివాసపురం జిల్లా పరిషత్తులతో పాఠశాల నుంచి 20 మంది స్కౌట్స్ విద్యార్థులు విద్యార్థులు, రావికంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి పదిమంది స్కౌట్స్ విద్యార్థిని విద్యార్థులు ఎంపిక అయ్యారని జిల్లా స్కౌట్స్ మేనేజర్ బిరుదు గద్ద నాగేశ్వరావు చెప్పారు. 2025, ఆగస్టు 15న ఏలూరు లో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పరేడ్ లో పాల్గొనుటకు జంగారెడ్డిగూడెం మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శ్రీనివాసపురం భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు ఎంపికైనారని తెలియజేయడమైనది.ప్రధానోపాధ్యాయులు ఇరపా గంగాదేవి మాట్లాడుతూ మా



స్కౌట్ విద్యార్థులకు ఇది మంచి సువర్ణావకాశం అని,దేశభక్తి, సమైక్యతాభావం అలవడుతుందని తెలిపారు. కామవరపుకోట మండలంలోని రావికంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి భీమరాజు తమ విద్యార్థిని విద్యార్థులు ఏలూరులో జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకలకు జిల్లా విద్యాశాఖ అధికారిని ఎంపిక చేయడం పై హర్షం వ్యక్తం చేశారు.

# యర్రవరంలో పొలం పిలుస్తోంది రా కార్యక్రమం

## ముఖ్య అతిథి గా పాల్గొన్న ఎ డి శ్రీనివాసరావు, ఎ ఓ దివ్యశ్రీ

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



పొలం పిలుస్తోందిలో భాగంగా యర్రవరంగ్రామంలో వ్యవసాయ శాఖ అధికారులు ఆధ్వర్యంలో రైతులకు బుధవారం అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏ డి శ్రీనివాసరావు, హార్టికల్చర్ మండల అధికారి దివ్యశ్రీ ,ఎ. ఓ నరసింహారావు,లు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ శాఖ,వాటి అనుబంధ రంగాల ఆధ్వర్యంలో అధికారులు రైతులకు వ్యవసాయ సాగుకు,క్రిమి కీటకాల నిర్మూలనకు అవలంబించవలసిన పద్ధతులపై చర్చించారు. లాభసాటిగా ఉన్న వ్యవసాయని ఎంచుకోవాలని రైతులకు సూచించారు. ఆర్టికల్చర్ లోఆయిల్ ఫామ్ వ్యవసాయ వలన రైతులకు లాభసాటిగా ఉంటుందని,భూమి సారవంతముగా వుంటుందని అధికారులు తెలిపారు. ఎరువులు ఉపయోగములో పాతపద్ధతులను పాటించడం వలన భూమి సారవంతగాఉంటుందని,మంచి దిగుబడులు వస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్టికల్చర్ ఎ డి శ్రీనివాసరావు. మాట్లాడుతూ. రైతులకు ఆధునిక పద్ధతిలో వ్యవసాయ యంత్రాలను ప్రభుత్వం సబ్సిడీల రూపంలో రైతులకు అందించు చున్నారని వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యూరియాతోపాటు నానో యూరియా పిచికారిపై రైతులు అవగాహన పెంచుకోవాలని కోరారు. రైతులు కు మరింత సమాచారం కొరకు రైతు సేవా కేంద్రాలను ఉపయోగించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో నాయకులు బస్వా ప్రసాద్,మైరాల కనకారావు,ఆకుల నాని,రైతులు బీసెట్టి ప్రసాద్,బద్ది దివాణం,కొల్లుమల్ల జగ్గారావు,బొరుసు ప్రసాద్,వ్యవసాయ శాఖ సిబ్బంది,మనోజ్ ,మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# ముద్రగడ త్వరగా కోలుకోవాలని గిరిజన వాసులు పూజలు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



మాజీ మంత్రి వైసిపి పిఏసి సభ్యులు ముద్రగడ పద్మనాభం ఆరోగ్యం మెరుగుపడి సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని బురదకోట పంచాయతీ పరధి లో ఉన్న గిరిజన తండా బాపన్న దార రామాలయంలో గిరిజన వాసులు పూజలు నిర్వహించారు. ముద్రగడ పద్మనాభం సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి వచ్చి ప్రజాక్షేత్రంలో ప్రజలకు సేవలు అందించాలని గిరిజన వాసులు పూజలు నిర్వహించారు.

# ఆంధ్రా భద్రాద్రి క్షేత్ర నిర్మాణానికి విరాళాలు ప్రకటించిన పలువురు దాతలు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం లోని ప్రత్తిపాడు సమీపంలో ని 16 వ జాతీయ రహదారిని ఆనుకుని నరేంద్ర గిరి కొండపై దాతల సహకారంతో నూతనంగా నిర్మితమవుతున్న ఆంధ్రా భద్రాద్రి క్షేత్ర నిర్మాణానికి బుధవారం పలువురు దాతలు విరాళాలు అందించారు. ప్రత్తిపాడు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ చిలకమర్తి వీరభద్రం 10 వేల రూపాయలు ఇవ్వడమే కాకుండా విరివిగా విరాళాలు సేకరించి క్షేత్ర నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని ఆయన తెలిపినట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు చాట్ల పుష్పారెడ్డి,పత్రి రమణ, తేజోమూర్తుల సుబ్రహ్మణ్య శర్మ తెలిపారు. అదేవిధంగా ధర్మవరం గ్రామానికి చెందిన వేములూరి రాంబాబు సుమారు 40 వేల రూపాయల ఖర్చుతో స్వామివారి ఊరేగింపు పల్లకి మరియు ఆలయంలో ఉన్న 4 ప్రధాన స్తంభాలకు దశావతారాలను వేయడానికి ఒక్కొక్క స్తంభానికి 30000 రూపాయల ఖర్చుతో గోగుల వెంకటేశ్వరరావు,తేజోమూర్తుల పవన్ కుమార్,పచ్చారి సూర్యప్రసాద్,జొన్నపల్లి వెంకటరమణ ముందుకు వచ్చారని,ఏ రూపంలో అయినా దాతలు విరాళాలు ఇచ్చి ఆంధ్రా భద్రాద్రి క్షేత్ర నిర్మాణంలో భాగస్వాములై శ్రీరాముని ఆశీస్సులు పొందాలని కోరారు. ఆలయ కమిటీ సభ్యులైన తేజోమూర్తుల సుబ్రహ్మణ్య శర్మ,గోగుల వెంకటేశ్వరరావు,పచ్చారి సూర్యప్రసాద్ క్షేత్ర నిర్మాణంలో భాగంగా పూర్తి సహకారం అందించడమే కాకుండా దశావతారాల ప్రతిమలను స్తంభాలపై వేయించడానికి ముందుకు రావడం అభినందనీయమని, శ్రీరాముని కృపాకటాక్షాలు వారిపై ఉండాలని చాట్ల పుష్ప రెడ్డి,పత్రి రమణ అన్నారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ కమిటీ సభ్యులు శాలువాలు కప్పి వేదమంత్రాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వెలుగూరి హరే రామ్,మేడిద నాగ అంజనేయులు పాల్గొన్నారు.

# నులి పురుగులు పిల్లల ఆరోగ్యానికి హానికరం

ప్రజాభూమి, వి.ఆర్.పురం



కడుపులో నులిపురుగుల వల్ల పిల్లల ఆరోగ్యం క్షీణిస్తుందని, పిల్లల ఆరోగ్యానికి హానికరం అని రేఖపల్లి ప్రభుత్వ వైద్యశాల వైద్యుడు అనిల్ కుమార్ అన్నారు. రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం పరిధిలోని డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో అన్ని సచివాలయాలా పరిధిలో వున్నా అన్ని గ్రామాలలో ఉన్నటు వంటి పాఠశాలలు, కాలేజీలు మరియు అంగనవాడి సెంటర్ లో వున్నా పిల్లలకు (జాతీయ నులిపురుగులు నివారణ దినోత్సవం ) కార్యక్రమంనీ బుధవారం నిర్వహించారు. దీనిలోని భాగంగా వైద్యుడు మాట్లాడుతూ 1నుండి 2 సంవత్సరాలు పిల్లలకు ఆల్బండాజోలు మాత్ర టాబ్లెట్ అర ముక్క వెయ్యాలి అలాగే 2నుండి 19సంవత్సరాలు పిల్లలకు పూర్తి మాత్ర వేయాలనీ, ఈ మాత్రను కొద్దీ చెపు చెప్పరించి నమ్మాలి నీళ్లతో మింగాలనీ, మల మూత్రం విసర్జన బయట ప్రాంతంలో చేయకూడదనీ, మరుగు దొడ్లను వాడుకోవాలని పరిసరాల పరిశుభ్రత పాటించాలనీ అన్నారు. పిల్లలు ఆటలు ఆడుకున్న తరువాత సబ్బుతో చేతులను కడుక్కోవాలని, బయటకు వెళ్ళేటప్పుడు చెప్పులు దరించాలనీ, చెప్పులు వేసుకోకపోతే శర్మం ద్వారా, మన గోర్లు లో వున్నా మట్టి ద్వారా మన శరీరంలో ప్రవేశించి, మనం తిన్న ఆహారంని ఇవి తినేసి మనకు కడుపు లో నొప్పి, వాంతులు, విరోషానాలు, నీరసం వంటి లక్షణాలు వస్తాయని, కావున పిల్లలందరూ 6నెలలుకు ఒక్కసారి ఈ ఎన్ డి డి ప్రోగ్రామ్ ఆగష్టు మరియు ఫిబ్రవరి లో ఉంటుందనీ, ఈ రోజు మిగిలిన పిల్లకు 20.08.2025 నా మాప్ డే రోజు మిగించట్టం జరుగుతుందనీ తెలిపారు. ఈకార్యక్రమంలో పి హెచ్ ఎన్ భద్రకాళి, హెచ్ వి సీత, ఏఎన్ఏ లు మహేశ్వరీ, శశికల, లక్ష్మి, పార్వతి, హెల్త్ అసిస్టెంట్స్, శ్రీనివాస్, రాత్తయ్య, సతీష్ సత్యనారాయణ, ఏంఎల్ హెచ్పి లు పోషి, మంగ, పవన్, అనూష, ఆశలు లు, టీచర్స్, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల వినియోగం సమాజానికి చేటు.

## ఐటిడిఎ పి ఓ కె.రాములు నాయక్.



ప్రజాభూమి, బుట్టాయగూడెం

మాదకద్రవ్యాల వినియోగం సమాజానికి చేటు అని కోట రామచంద్రపురం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కె.రాములు నాయక్ అన్నారు. కోట రామచంద్రపురం సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నషా ముక్త్ భారత్ అభియాన్‌లి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞ నిర్వహించారు. ఐటిడిఎ పి వో రాములు నాయక్ మాట్లాడుతూ దేశంలో ముఖ్యంగా యువతరంలో మాదకద్రవ్య వ్యసనం తీవ్రమైన ఆందోళనకరంగా ఉంది అన్నారు. మాదకద్రవ్యాలను ఉపయోగించే వ్యక్తికే కాకుండా, కుటుంబం మరియు సమాజంపై కూడా ప్రమాదకరమైన పరిణామాలకు దారితీస్తుందని చెప్పారు. మాదకద్రవ్యాలను వాడటం వలన సమాజంలో నేరాల రేటు పెరుగుదలకు దారితీసి, సమాజంమొత్తం మీద హానికరమైన ప్రభావాన్ని చూపుతోందని అన్నారు. ఈ సమస్యను ఎదుర్కోవడానికి ప్రజలలో సమాచార వ్యాప్తితో పాటు సమాజంలో అవగాహన కల్పించడం చాలా అవసరం అన్నారు. ఇటువంటి చర్యల ద్వారా మాదకద్రవ్యాల నిర్మూలన సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలియజేసినారు. ఈ కార్యక్రమం నందు ఐటిడిఎ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దెయ్యాల గట్టు చెరువు తెగిపోవడంతో బలరాపురం నుంచి ఏ మల్లవరం రోడ్డుపై ప్రవహిస్తున్న నీరు

## ఆయా గ్రామాలకు రాకపోకలకు తీవ్రత అంతరాయం

## ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ హుటా హుటిన సంఘన స్థలానికి చేరుకుని రెవెన్యూ ఇరిగేషన్ పోలీస్ శాఖల సమన్వయంతో చర్యలు

ప్రజా భూమి ప్రతినిధి రౌతులపూడి



కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం రౌతులపూడి మండలం బలరామపురం గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల దగ్గరలో గల దెయ్యాల కట్టు (చెరువు గట్టు) తెగిపోవడంతో బలరామపురం నుంచి ఏ.మల్లవరం రోడ్డుపై నీరు ప్రవహించడం తో రోడ్డు తెగిపోయి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలగడం తో విషయం తెలుసుకున్న ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా హుటా హుటిన సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. వెంటనే స్థానిక తహసీల్దార్ ఇరిగేషన్ శాఖ పోలీస్ శాఖాధికారులతో చరవాణి లో మాట్లాడి సమస్యను త్వరితగతిన పరిష్కరించి రాకపోకలు పునరుద్ధరించాల్సిందిగా ఆదేశించారు. దీంతో ప్రభుత్వం ఉన్నదా అధికారులు ఆ ప్రమాదాన్ని తొలిగిన పూర్తి చేసేందుకు తిరిగి ఆ ప్రాంతంలో రాకపోకలను పునరుద్ధరించే చర్యలు చేపట్టారు. దీంతో ఆ ప్రాంత ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

# ఘనంగా లింగంపర్తి సొసైటీ అధ్యక్షుడు పెంటకోట మోహన్ ప్రమాణ స్వీకారం మహోత్సవం

## ముఖ్య అతిధులు గా హాజరై శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ తంగెళ్ల,ఎమ్మెల్యే సత్యప్రభ,డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల బాబు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



లింగంపర్తి సహకార సంఘాల ద్వారా రైతులకు మెరుగైన సేవలను అందించాలని కాకినాడ ఎంపి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్,డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల బాబు పిలుపు నిచ్చారు .కాకినాడ జిల్లా ఏలేశ్వరం లోని వేదిక ఫంక్షన్లో ఎమ్మెల్యే సత్యప్రభ ఆధ్వర్యంలో జరిగిన లింగంపర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన అధ్యక్షుడుగా పెంటకోట మోహన్ తో పాటు సభ్యులు దనేకుల అదృష్టదీపుడు ,వేమగిరి ధర్మరత్నం ప్రమాణ స్వీకారం చేసారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధులగా పాల్గొన్న కాకినాడ ఎమ్ పి తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ డిసిసి బి ఛైర్మన్ తుమ్మల బాబు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ లింగంపర్తి సొసైటీ అభివృద్ధికి తమ పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంపి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్,ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ,డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల బాబు కూటమి నాయకులు,రైతులతో కలసి నూతన కమిటి సభ్యులను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరుపుల రామకృష్ణ,సి.బి.ఎన్ ఆర్మీ కోఆర్డినేటర్ యాళ్ల జగదీష్,జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబీ,రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు వెన్నా శివ,కూటమి నాయకులు సింగిలిదేవి సత్తిరాజు, అలమండ చలమయ్య,గొల్లపల్లి బుజ్జి, గంటిమల్ల రాజ్యలక్ష్మి,జ్యోతుల పెదబాబు,దాసం శేషారావు,గొంతిన సురేష్,బ్యాంకు రాజు,బొదిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి, సూతి బూరయ్య,బుద్ధ సూర్య ప్రకాష్,చిక్కాల లక్ష్మణరావు,లొండ లోవరాజు, బస్వా ప్రసాద్,మైరాల కనకారావు,గాబు కృష్ణమూర్తి,గాబు సుభాష్,రామకుర్తి కామేష్ తలపంటి బుజ్జి,గంగిరెడ్ల మణికంఠ,పలివెల శ్రీనివాస్, నూకతాటి ఈశ్వరుడు,పెంటకోట శ్రీధర్,జిగటాపు సూరిబాబు, వెలుగుల నాని,తదితర కూటమి నాయకులు,కార్యకర్తలు,లింగంపర్తి సొసైటీ సిబ్బంది, పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లా హెడ్ క్వార్టర్ లో స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

## జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. కాకినాడ పోలీస్ మైదానంలో జరుగుతున్న ఏర్పాట్లను జేసీ రాహుల్ మీనా..డీఆర్వో వెంకటరావు, పోలీస్ అధికారులతో కలిసి పరిశీలించారు. అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కాకినాడ పోలీస్ మైదానం వేదికగా జరగనున్నాయన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో అధికారులు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ప్రగతిని ప్రతిబింబించేలా వివిధ శాఖల సకటాలు, స్టాల్స్ ను ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో జేసీ వెంట బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసు కాకినాడ అర్బన్ తహశీల్దార్ వి.జితేంద్ర, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ దళితుల ఐక్యతపై దేశ వ్యాప్త మోడీ, బిజెపి కుట్ర

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం ఈ కుట్రలో భాగస్వామి చంద్రబాబు నాయుడు, చంద్రబాబు మాల సామాజిక వర్గంపై పగబట్టేసి తొక్కేసే కార్యక్రమాన్ని భుజాన్ని వేసుకుని నడిపిస్తున్నాడు. అన్ని రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గం పై తెలుగు రాష్ట్రాల్లో కత్తిగట్టాయి, దళితులను ముఖ్యంగా మాలలను హోల్సేల్గా వాడుకున్నటువంటి హోల్సేల్ మేనమామ, జగన్మోహన్ రెడ్డి దీనిపై కనీసం నోరు మెదపకపోవడం. ఈనాటికి తన స్టాండ్ ఏంటో చెప్పకపోవడం. అత్యంత బాధాకరం,కులాన్ని మతాన్ని రెచ్చగొట్టి ఈ దేశాన్ని విభజించి, దేశాన్ని అమ్ముకునే పనిలోపడ్డాడు. మోడీ అతని గుజరాతి పరివారం మొత్తం, ఎలక్షన్ కమిషన్ పావుగా వాడుకుని దొంగతనంగా గెలిచి, తన పబ్బం గడుపుకుంటూ ఉన్నాడు. రిజర్వేషన్ పేరుతో ఎంగిలి మెతుకులు పడేసి, అందులో వాటాల కోసం కొట్టుకు చావండి అనే ఉద్దేశంతోనే ఈ ఎస్సీ వర్గీకరణ తలపైకి తేవడం జరిగింది. ఈ దేశంలో అన్ని రాజ్యాంగ వ్యవస్థల్ని మోడీ నిర్వీర్యం చేశారు. దమ్ముంటే ఎలక్షన్లు రద్దుచేసి స్వాతంత్రంగా బ్యాలెట్ పేపర్ తో గెలిచి తన సామర్థ్యాన్ని నిరూపించుకోవాలి. బిజెపి, కులాల మతాల పేరుతో ప్రజలను విభజించి పాలించే పద్ధతి ఎంతో కాలం కొనసాగదన్న విషయాన్ని బిజెపి గమనించాలి. అపూర్వ సహోదరులు గురు శిష్యులు చంద్రబాబు నాయుడు రేవంత్ రెడ్డి ఇద్దరు కూడా మాల సామాజిక వర్గం పై సాధిస్తున్న కక్ష సాధింపు విషయంలో ఇకనైనా పునర్ ఆలోచన చేసుకోవాలి. ఎస్సీ వర్గీకరణ తప్పు వెనక్కి తీసుకోవాల్సిందే, తెలుగు రాష్ట్రాల్లో జరిగిన ఎస్సీ వర్గీకరణ టెంపరరీ మాత్రమే శాంతియుత నిరంతర పోరాటం. పార్లమెంట్లో అమెండ్మెంట్ చేసేవరకు, ఇప్పుడు ఇచ్చిన ఏడుగురు జడ్జిల తీర్పును 11 జడ్జిల, అంతకన్నా ఎక్కువ జడ్జిలతో ఈ తీర్పును పునః సమీక్షించేంతవరకు ఈ నిరంతర శాంతియుత పోరాటం కొనసాగుతుంది నేషనల్ ప్రెసిడెంట్ ఫర్ రాక్స్ అండ్ మాల మహానాడు డాక్టర్ రత్నాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పుల ప్రేమ్ బాబు, నెల్లి సూరిబాబు, కూసి కొండబాబు, ఏమ్ముల సత్తిబాబు, సలాది బాబులు, కాకర వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

# నషా ముక్త్ మత్తు పదార్దాల రహిత మండలంగా కృషి చేద్దాం



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్.లక్ష్మి ఆదేశాలు మేరకు పిఠాపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ సిహెచ్ ఎస్ కే దుర్గాదేవి మరియు జిల్లా బాలల పరిరక్షణ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ పై ప్రతిజ్ఞ మరియు అవగాహన సదస్సులు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆర్ ఆర్ బి హెచ్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ దుర్గాదేవి మాట్లాడుతూ నషా ముక్త్ భారత్ అభియాన్ అనేది భారత్ ప్రభుత్వము ప్రారంభించిన ఒక జాతీయ అవగాహన కార్యక్రమం. ఈ కార్యక్రమంను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకొని మత్తు పదార్దాలు రహిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముగా తీర్చిదిద్దాలనే ఉద్దేశ్యంతో ఈరోజున స్కూల్ మరియు కళాశాలల నందు అవగాహన కార్యక్రమములు నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఈ నషా ముక్త్ భారత్ ముఖ్య ప్రధాన ఉద్దేశ్యం మత్తుపదార్దాల వినియోగాన్ని తగ్గించడం, యువతలో ఆరోగ్య కరమైన అలవాట్లను పెంపో%శీ%దించడం, కుటుంబం, సమాజం, దేశం అభివృద్ధి దిశగా నడిపించడం. మన దేశం యొక్క భవిష్యత్తు మన యువత చేతుల్లో ఉంది. కానీ ఆ యువతలో చాలా మంది మత్తు పదార్థాల బారిన పడుతున్నారు. పొగాకు, మద్యం, గుట్కా, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు ఒక్క వ్యక్తినే కాకుండా, మొత్తం కుటుంబాన్ని మరియు సమాజాన్ని నాశనం చేస్తాయి. మత్తు పదార్థాల తీసుకోవడం వలన శరీర ఆరోగ్యం పాడవుతుంది. గుండె, ఊపిరితిత్తులు,కాలేయం దెబ్బతింటాయి. చదువు,ఉద్యోగం, వ్యాపారం అన్నీ దెబ్బతింటాయి. కుటుంబ కలహాలు,ఆర్థిక నష్టం, నేరాలు పెరుగుతాయి. చివరికి ప్రాణ నష్టం కూడా సంభవిస్తుంది. మనమందరం గుర్తుంచుకోవాల్సిన విషయం ఏమిటంటే,మత్తు పదార్థాల బానిసత్వం ఒక రోగం, కానీ ఇది నివారించగలిగిన రోగం. మనం చిన్నప్పటినుంచే సరైన అలవాట్లు పెంపొందించుకుంటే, ఇలాంటి ప్రమాదాల నుండి దూరంగా ఉండవచ్చు. మనం ఎప్పుడూ మత్తు పదార్థాలను తాకకూడదు. మన స్నేహితులు, బంధువులు,పొరుగువారు ఈ అలవాట్లలో ఉంటే వారిని ప్రేమతో, సహనంతో మార్చడానికి ప్రయత్నించాలి. గ్రామం, పాఠశాల, కాలేజీ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. పిల్లలు, యువతలో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు పెంపొందించాలి. ఎవరైనా విద్యార్థులు మత్తు పదార్థలు వాడుతున్నట్లు సమాచారం తెలిసిన చూసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా పోలీస్ 112 కి లేదా 1933 కి కాల్ చేసి సమాచార ఇవ్వాలన్నారు. అనంతరం మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కేశవరావు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి.దుర్గారాణి, ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ, బి పి సి సూర్యకుమారి, అంగన్వాడీ కార్యకర్తలు రత్నాకుమారి , శాంతకుమారి, అమరావతి కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి అనేందుకు అన్నదాత సుఖీభవ నిదర్శనం - ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు

ప్రజాభూమి అమలాపురం



కూటమి ప్రభుత్వం రైతులు పక్షపాతి అనేందుకు నిదర్శనం అన్నదాత సుఖీభవ కార్యక్రమం అని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. అమలాపురం పేరూరు వై జంక్షన్ వద్ద అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు .వందట్రాక్టర్లుతో చేపట్టిన రైతు కృతజ్ఞతార్యాలి భట్నవిల్లి వై జంక్షన్ వరకు పట్టణంగుండా సాగిందీ. అనంతరం మోడి చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ పొటోలకు పాలా భిషేకం చేసారు. ఈర్యాలీలో ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు మెట్ల రమణబాబు మట్టా మహాలక్ష్మి అధికార జయలక్ష్మి కూటమి నాయకులు నల్లా శ్రీధర్ లింగోలు పండు కంకటాల రాంబాబు మట్టా మహాలక్ష్మి కంచిపల్లి అబ్బులు. సత్తి వెంకట రత్నం ముత్తాబత్తుల వెంకట రమణ పెద్దిరెడ్డి సత్యనారాయణ ఇసుకపట్ల రఘుబాబు అరిగెల నానాజీ పరమట చిట్టిబాబు పడాల నానాజీ బుడితి చిట్టిబాబు చిక్కం సూర్య మోహన్ యాళ్ల సతీష్ బొర్రా ఈశ్వర రావు వేగిరాజు వెంకట రాజుసాధనాలచిన సత్యనారాయణబండారు వెంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు .

## చించినాడ బ్రిడ్జిపై రెండు రోజులు ట్రాపిక్ నిలుపుదల: కలెక్టర్

ప్రజాభూమి అమలాపురం



అంబేద్కర్ కోనసీమ జిల్లాలో దిండిబి దిగమర్రు జాతీయ రహదారి 216 బేరింగ్ రీప్లేస్‌మెంట్ మరమ్మత్తు పనుల నిమిత్తం చించినాడ వంతెన వద్ద ట్రాఫిక్ ఈనెల 18, 21 తేదీ లలో రెండు రోజులపాటు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు పూర్తిగా రాక పోకలను నిలుపుదల చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీ య రహదారి ఆధారిటీ అధి కారులు మరియు రోడ్డు కాంట్రాక్టర్ బేరింగ్‌ల కొలతలు మరియు స్లీవ్ స్థానాల ధృవీకరణ కోసం స్పాన్‌లను ఎత్తివేయాలని ప్రతిపాదించారని ఆ దిశగా ఈనెల 18 మరియు 21 తేదీలలో రెండు రోజుల పాటు పూర్తి ట్రాఫిక్ నిలుపుదల కోసం అభ్యర్థించారన్నారు ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని, ట్రాఫిక్ నిలు పుదల సమయంలో వాహనాల రాకపోకలను సజావుగా మళ్లించడం మరియు నిర్వహించడం కోసం సంబంధిత విభా గాలు మరియు వాహన దారులకు అవసరమైన సూచనలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారుఈ యొక్క ట్రాఫిక్కు పూర్తి స్థాయి నిలుపుదల కొరకు సంబంధిత విభాగాలు పూర్తి సమన్వయం వహిం చాలని వాహనదారులు కూడా అధికారులకు పూర్తి గా సహకరించాలని ప్రకటన ద్వారా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## వాహనాల తనిఖీలో మైనర్లు పట్టుబడితే తల్లిదండ్రులు బాధ్యత వహించాలి

ప్రజాభూమి అమలాపురం



రవాణాశాఖ వాహనాల తనిఖీల్లోమైనర్లు పట్టుబడితే తల్లి తండ్రు లు బాధ్యత వహించాల్సి ఉంటుందని అంబేద్కర్ కోనసీమ జిల్లా రవాణాధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. తనిఖీల్లో మోటార్ బైక్ నడుపుతూపట్టుబడిన మైనర్ తండ్రిని కార్యాలయానికి పిలిపించి బుధవారం కౌన్సిలింగ్ ఇచ్చారు. 18 సం:లు పూర్తయిన తరువాతనే డ్రైవింగ్ లైసెన్స్ పొందాలని, హెల్మెట్ ధరించి మోటార్ బైక్ నడపాలని, రహదారి భద్రత విషయంలో పిల్లల పూర్తి బాధ్యత తల్లితండ్రులదేనని డిటీఓ పేర్కొన్నారు. తనిఖీల్లో మైనర్ పట్టుబడితే కోర్టుకి ప్రాసిక్యూషన్ పెడతామని తద్వారా తండ్రి శిక్షకు గురి అవుతాడని హెచ్చరించారు. రహదారిభద్రత ఉల్లంఘన ఉపేక్షించేది లేదని కఠినచర్యలు తప్పవని డిటీఓ హెచ్చరించారు. కౌన్సిలింగ్ లో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్స్ రవికుమార్,జ్యోతి సురేష్ కౌశిక్ పాల్గొన్నారు.

## కొత్తపేట ఎమ్మెల్యే బండారుకు త్రుటిలో తప్పిన ప్రమాదం

ప్రజా భూమి ప్రతినిధి ఆలమూరు



ఆలమూరు లో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు లబ్ధి చేకూరడంతో ఆలమూరులో రైతులు నిర్వహిస్తున్న రైతు సంబరాలు కార్యక్రమంలో బుధవారం పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు త్రుటిలో ప్రమాదం నుండి బయటపడ్డారు. ఎంతో వైభవంగా ఘనంగా రైతులు ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం ఆయన ఎడ్ల బండి పై ప్రయాణిస్తుండగా బెలూన్ పేలడంతో ఎద్దు బెదిరి కంగారు పడడంతో బండి పై నుండి అందరూ కింద పడ్డారు. బండి పై ప్రయాణిస్తున్న ఎమ్మెల్యే బండారి సత్యానందరావు ఆకుల రామకృష్ణ చిలువూరి సతీష్ రాజు తదితరులకు స్వల్ప గాయాలయ్యాయి. స్వల్ప ప్రమాదం నుండి ఎమ్మెల్యే బయటపడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నట్లు అయింది.ఎంతో ఆనందంగా జరుగుతున్న ఈ సంబరాలు ఒక్క క్షణం అలజడికి గురైనారు.

## వెండితెరపై నవ్వుల రేడు రేలంగి

**రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్**

**హాస్య నట చక్రవర్తి, పద్మశ్రీ రేలంగి వెంకట్రామయ్య 115వ జయంతి పురస్కరించుకొని పుష్కర్ ఘాట్ వద్ద విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన మంత్రి కందుల దుర్గేష్**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



తెలుగు సినిమా హాస్యానికి పద్మశ్రీ రేలంగి వెంకట్రామయ్య మకుటం లేని మహారాజు అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. హాస్య నట చక్రవర్తి, పద్మశ్రీ అవార్డు గ్రహీత కీ.శే. రేలంగి వెంకట్రామయ్య 115వ జయంతి పురస్కరించుకొని బుధవారం రాజమహేంద్రవరం పుష్కర్ ఘాట్ వద్ద కందుల దుర్గేష్ ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. తెలుగు తెరపై చెరగని నవ్వుల సంతకం, వెండితెరపై నవ్వుల రేడు రేలంగి అని ఆయన ప్రస్థానాన్ని మంత్రి దుర్గేష్ మననం చేసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ తెలుగు చిత్రసీమ నవ్వుల వనంలో వాడని పువ్వు హాస్యనట సామ్రాట్ రేలంగి అని కొనియాడారు. తన ఆకారంతోను, ఆహార్యంతోను ఆడియన్స్ ను హాస్యపు ఊయలలు ఊగించిన నవ్వుల రేడు ఆయన అని పేర్కొన్నారు. ఒకే షాట్‌లో ముఖంలోని భావాలు మార్చి ప్రదర్శించడం, అందుకు అనుగుణంగా డైలాగ్‌లను టైమింగ్‌లో పలికి హాస్యం పండించడంలో ఆయనకు ఆయనే సాటిగా పేరు తెచ్చుకున్నారని గుర్తుచేశారు. కీలుగుర్రం, గుణసుందరి కథ, పాతాళ భైరవి, పెద్ద మనుషులు, మాయాబజార్, మిస్సమ్మ లాంటి ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో నటించడంతో పాటు వందలాది చిత్రాల్లో కీలక పాత్రలు పోషించి వెండితెరను ఏలిన హాస్యపురాజు రేలంగి అని కీర్తించారు. దశాబ్దాల తన సినీ ప్రయాణంలో ఎన్నో విభిన్నమైన కథలు, విలక్షణమైన పాత్రలు, విరామమెరుగని విజయాలు రేలంగి ఖాతాలో కనిపిస్తాయని, ఒక్క మాటలో చెప్పాలంటే రేయింబవళ్లు చెప్పుకున్నా తరగని చరిత్ర రేలంగిదని మంత్రి దుర్గేష్ అన్నారు. తెలుగు సినిమా హాస్య కుటుంబ వంశవృక్షాన్ని వివరిస్తే మొదటి స్థానం రేలంగిదేనన్నారు. తనదైన నట వైదుష్యంతో ప్రేక్షకులను నవ్వించిన రేలంగి చిరస్మరణీయుడని మంత్రి దుర్గేష్ అన్నారు.

## గృహనిర్మాణ సంస్థసొంత ఇంటికలను సాకారం చేయాలి: కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



పేదోళ్ల ఇంటికి భరోసాగా గృహ నిర్మాణ సంస్థ నిలిచి సొంత ఇంటి కలను సాకారం చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ గృహ నిర్మాణ సంస్థ ఇంజ నీర్లను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం లో గృహ నిర్మాణ సంస్థ ఇంజనీర్లతో జరిగిన సమావేశం నకు అధ్యక్షత వహించి గృహ నిర్మాణాల పురోగతు లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణంలో ఉన్న గృహాలను పూర్తి చేయాలని ఆదేశించారు జిల్లాలో మొత్తం 41,366 గృహాలు మంజూరు కాగా వీటిలో 19,796 గృహాల నిర్మాణాలు పూర్తి కాబ డ్డాయన్నారు. వీటిలో మిగిలిన గృహాలలో ఈ నెలాఖరు నాటికి 1,150 గృహ నిర్మాణాలను పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశిం చారు. ఫీమ్ స్థాయిలో ఉన్న 12,571 గృహాల నిర్మా ణాల ను డిసెంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేయాల న్నారు. రాష్ట్రానికి నూతనంగా 3 లక్షల గృహాలు మంజూరు కాగా వీటిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు 9,155 గృహాలను కేటాయించారన్నారు అందు లో ఇప్పటి వరకు 7241 గృహాల నిర్మాణాలు ప్రారం భించబడి గృహ నిర్మాణాల పురోగతిలో కోనసీమ జిల్లా రెండో స్థానం లో నిలిచిం దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందరికీ ఇండ్లు పథకంలో భాగంగా గ్రామీణ ప్రాంతాలలో 3, పట్టణ ప్రాం తాలలో రెండు సెంట్లు భూమిని కేటాయించడం జరుగు తుంద న్నారు. పి ఎం ఏ వై 2.0 కింద బిపిఎల్ కుటుంబాలు ఈ అవకాశాన్నీ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పూర్వపు లబ్ధి పొంది ఉండకుండా ఉన్న వారు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సొంత ఇంటి స్వప్నాన్ని సాకారం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గృహ నిర్మాణ సంస్థ పిడి నరసిం హారావు ఈఈ లు, డి ఈ లు ఏఈలు తదిత రులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ, సిపిఎం, సిపిఐ, వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన

ప్రజాభూమి అమలాపురం



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు కొండేటి చిట్టిబాబు ఆధ్వర్యంలో రాష్ట్ర కిసాన్ సెల్ కాంగ్రెస్ పార్టీ చైర్మన్ కామన ప్రభాకర్ రావు పిలుపుమేరకు బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సిపిఐ, సిపిఎం, వామపక్షాలతో కలసి నిరసన ప్రదర్శన చేపట్టారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరికి నిరసనగా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన చేపట్టి నినాదాలు చేశారు. అనంతరం కలెక్టర్ ఆఫీసులో ఈవో కు నాయకులు మెమోరాండం అందజేసారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత వ్యవసాయ మార్కెట్ల చట్టాన్ని విదేశీ స్వదేశీ కంపెనీల ఎగుమతి దిగుమతి వ్యాపార ప్రయోజనాలకు అనుగుణంగా మార్పులు చేసిందని, ఈ విధానం ప్రకారం పంటలకు మద్దతు ధర విధానం ఉండదని, ప్రభుత్వ ఏజెన్సీలు కొనుగోలు చేయవని రైతులు నేరుగా గ్రూపులుగా గాని అగ్రిమెంట్ చేసుకుని కంపెనీ రూల్స్ ప్రకారం పంటలు పండించి ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వ ఈ ఏడాది బడ్జెట్లో ధరల స్థిరికరణ నిధి ఎత్తివేసిందని, ఎరువులు పరికరాలు పై సబ్సిడీలు కోత విధించిందని, పది సంవత్సరాలు దాటి ట్రాక్టర్లపై నిషేధం విధించింద న్నారు. ఎఫ్ సి ఐ తదితర గొడవలను ఆదానికి అప్పగించిందని, ప్రభుత్వ ఏజెన్సీలు కొనడం లేదని అధికారంలోకి వచ్చిన తరువాత ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ చేసుకోవాలని ఒత్తిడి చేస్తున్నారని మనం ఎగుమతి చేసే వస్తు వులపై సుంకం విధిస్తాన ని ట్రంప్ బెదిరిస్తుంటే మన ప్రధాని మోదీ మౌనంగా ఉండటం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కేకేసి అధికార ప్రతినిధి పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి, నియోజక వర్గం కోఆర్డినేటర్ అయితా బత్తుల సుభాషిని, ఏఐసిసి మెంబర్ యార్లగడ్డ రవీంద్ర, జిల్లా కిసాన్ సెల్ కోఆర్డినేటర్ దేశనీడి భాస్కరరావు, జిల్లా మాజీ కిసాన్ సెల్ అధ్యక్షులు గెద్దం సురేష్, బాబు, రాజోలు కోఆర్డినేటర్ సరళ్ళ ప్రసన్నకుమార్, అమలాపురం రూరల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలేశ్వరపు రాధాకృష్ణ, మామిడి కుదురు మండల ప్రెసిడెంట్, అప్పన శ్రీరామకృష్ణ రాష్ట్ర ఒబిసి పార్మర్ కో ఆర్డినేటర్ బి .ఎ. జె .డబ్ల్యు రెడ్డి బాబు, బత్తుల సురేష్ బాబు, మొల్లేటి వెంకటేశ్వరరావు, వస్కా బాబు వాండ్రాసి దొరబాబు, ఎన్. వెంకటేశ్వరరావు, మధు రాజు, చింతా బాబురావు, మీసాల బాబి, మోర్తా శోభన్ బాబు అయితాబత్తుల కుమార్ సింగ్, కేకేసి జిల్లా అధ్యక్షులు నీతిపూడి బాల సత్యనారాయణ, గోడి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు

## రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాల హెచ్చరికలు: బొమ్మూరు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు 8977935611

**ఆర్డీవో రాజమండ్రి 0883 - 2442344-ఆర్డీవో కొవ్వూరు 08813- 231488**

**24 ఇ 7 పర్యవేక్షణ కోసం ప్రత్యేక చర్యలు - జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




ఉత్తర ఆంధ్రప్రదేశ్ & దక్షిణ ఒడిశా తీరానికి సమీపంగా అల్పపీడనం ఏర్పడటంతో, ఆగస్టు 13 నుండి 14 వరకు జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ ప్రకటించిన నేపథ్యంలో అప్రమత్తంగా వ్యవహరిస్తున్నట్లు, ఆమేరకు క్షేత్ర స్థాయిలో తగిన చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు బుధవారం రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత, సిసిఎల్ఏ కమిషనర్ జి జయలక్ష్మి లు అమరావతి నుంచి దృశ్య మాధ్యమం ద్వారా జిల్లా కలెక్టర్ లకు ముందస్తు చర్యలు పై సూచనలు చేయడం జరిగింది. స్థానిక కలెక్టరేట్ దృశ్య మాధ్యమ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ వాతావరణ హెచ్చరికలు నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బొమ్మూరు కలెక్టరేట్‌లో, అదే విధంగా రెండు డివిజన్ మండల కేంద్రాల్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. బొమ్మూరు కలెక్టరేట్ లోజిల్లా కంట్రోల్ రూమ్ నంబర్: 8977935611 ద్వారా 24x 7 మూడు షిఫ్ట్ ల్లో సిబ్బందిని నియమించి అప్రమత్తంగా వ్యవహరి స్తున్నట్లు తెలియ చేశారు.రాజమండ్రి, కొవ్వూరు డివిజన్ పరిధిలో కూడా కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని ఆర్డీవో లను జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆదేశించారు. అన్ని మండల కేంద్రాలలో అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. జిల్లా యంత్రాంగం అన్ని జాగ్రత్త చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆర్డీవో రాజమండ్రి 0883- 2442344, ఆర్డీవో కొవ్వూరు 08813- 231488 కంట్రోల్ రూమ్ నెంబర్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు పాల్గొన్నారు.

## నన్నయ విద్యార్థులు విశ్వ పౌరులుగా ఎదగాలి: తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్

**డ్రీమ్స్, డైరెక్షన్, డిజైర్, డిసిప్లిన్, డిటర్మినేషన్ తో విజయం**

**వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ విద్యార్థులు విశ్వపౌరులుగా ఎదగాలని, విశ్వజనీనమైన ఆలోచనలతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి నరసింహకిషోర్ అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎన్టీఆర్ కన్వెన్షన్ సెంటర్ లో జరుగుతున్న యాంటీ ర్యాగింగ్ వీక్ ప్రోగ్రామ్ కు ముఖ్య అతిథులుగా జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్, వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ హాజరయ్యారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో మొక్కను నాటి, సమావేశ మందిరంలో నన్నయ విగ్రహానికి పూలమాలవేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ డి నరసింహ కిషోర్ మాట్లాడుతూ ర్యాగింగ్ అనేది ఇతరుల స్వేచ్ఛను భంగం చేసే, అవమానపరచడమని అటువంటి దుష్ కార్యాలకు విద్యార్థులు పాల్పడకూడదని హెచ్చరించారు. చదువుకొనే వయస్సులో అపారమైన జ్ఞానాన్ని సంపాధించుకొనే అవకాశం ఉంటుందని దానిని విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటే ఉన్నత శిఖరాలకు చేరుకుంటామని చెప్పారు. డ్రగ్స్ తీసుకొని జీవితాలను అనేక మంది పాడుచేసుకుంటున్నారని, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల జోలికి విద్యార్థులు పోవద్దని హెచ్చరించారు.

వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో ర్యాగింగ్ వ్యతిరేక వారోత్సవాన్ని జరుపుకుంటున్న నేపథ్యంలో ర్యాగింగ్ ఒక సంప్రదాయం కాదని, మానసిక రుగ్మతగా విద్యార్థులు గుర్తించాలని అన్నారు. విద్యార్థులు ప్రపంచం చూడాలనుకునే మార్పుగా ఉండండి అని గాంధీజీ చెప్పిన మాటలను గుర్తుచేశారు. బలం జీవితం - బలహీనత మరణం అంటూ స్వామి వివేకానంద చెప్పిన మాటలను ఉదహరిస్తూ బలహీనులను రక్షించడంలో నిజమైన బలం ఉందని, వారిని బెదిరించడంలో కాదని స్పష్టం చేశారు. విద్యార్థులు విజయం సాధించాలంటే ఐదు డి లతో సాధ్యమవుతుందన్నారు. డ్రీమ్స్, డైరెక్షన్, డిజైర్, డిసిప్లిన్, డెటెర్మినేషన్ తో ముందుకు సాగితే విజయం సాధించవచ్చునని తెలిపారు. ర్యాగింగ్ కలలను నాశనం చేస్తుందని, ప్రతి విద్యార్థి కలలు కనడానికి సురక్షితంగా భావించే సంస్కృతిని నిర్మిద్దామని అన్నారు. సీనియర్లు హింసించేవారిగా కాకుండా, మార్గదర్శకులుగా ఉండాలని సూచించారు. నన్నయ విశ్వవిద్యాలయాన్ని వ్యక్తిత్వంతో విజయాన్ని కొలవగల ప్రదేశంగా మారుద్దామని విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు. తరువాత మాదకద్రవ్య రహిత సమాజానికి కృషి చేస్తానని, ర్యాగింగ్ కు పాల్పడనని ఎస్పీ డి నరసింహకిషోర్ సమావేశంలోని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎస్పీ ని సన్మానించి జ్ఞాపికను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె.వి.స్వామి, స్టూడెంట్ అఫైర్స్ డీన్ ఆచార్య ఎన్. ఉదయభాస్కర్, లీగల్ ఆఫీసర్ నందెపు నాగేంద్రరావు విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి: ఇన్స్పెక్టర్ పి.వి. సూర్య మోహన్

**చదువుతో బంగారు భవిష్యత్తు**

**జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఆర్. అనంత ప్రదీప్**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



నషా ముక్త్ భారత్ అభియాన్ (మాదక ద్రవ్యల నిర్మూలన) కార్యక్రమంలో భాగంగా, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, ఈగల్ డిపార్ట్మెంట్, ప్రభుత్వ హాస్పిటల్ డి-అడిక్షన్ సెంటర్ మరియు పుస్కారమాత డ్రగ్ ఎడిక్షన్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల, రాజమహేంద్రవరం వద్ద విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈగల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి.వి. సూర్య మోహన్ మాట్లాడుతూ, "భారతదేశాన్ని మత్తు పదార్థాల రహిత దేశంగా తీర్చిదిద్దడం ప్రతి పౌరుడి బాధ్యత" అని పేర్కొన్నారు. మత్తు పదార్థాలకు బానిసలైన వారిని వెంటనే కౌన్సిలింగ్ కోసం డి-అడిక్షన్ సెంటర్లకు తీసుకెళ్లాలని సూచించారు. మాదక ద్రవ్యాల రవాణా లేదా విక్రయం జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే 1972 నంబర్‌కు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు.

జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఆర్. అనంత ప్రదీప్ మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలగాలని, ఇటువంటి కార్యక్రమాల ద్వారా సమాజంలో చైతన్యం పెంపొందుతుందని తెలిపారు. విద్యార్థులు మత్తుకు బానిసలు కాకుండా, ఉన్నత విద్యతో బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని, భావితరాలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులతో మత్తుపదార్థాల వ్యతిరేక నినాదంతో ప్రతిజ్ఞ చేయించడం, నషా ముక్త్ భారత్ అభియాన్ గోడపత్రికల ఆవిష్కరణ జరిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది, ఈగల్ టీమ్, ప్రభుత్వ హాస్పిటల్ సిబ్బంది, పుస్కారమాత ఆర్గనైజేషన్ సభ్యులు, కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



# జ్ఞానాన్ని అందించే విద్యా కేంద్రాలు గ్రంథాలయాలు

## - ప్రిన్సిపాల్ యస్. నాగేంద్ర

ప్రజాభూమి, వేంపల్లె



గ్రంధాలయాలు పుస్తకాల బండగారము మాత్రమే కాకుండా చదవడానికి, పరిశోధనకు మరియు ఆలోచనలకు ప్రేరణ కలిగించే జ్ఞానాన్ని అందించే విద్యా కేంద్రాలని స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ యస్.నాగేంద్ర తెలిపారు. గ్రంథాలయ పితామహుడుగా పేరందిన డాక్టర్ సీయాలి రామామృత రంగనాథన్ జన్మదినాన్ని పురస్కరించుకొని గ్రంధాలయ శాఖ అధిపతి మాధవరావు ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా ప్రిన్సిపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్రాసు రాష్ట్రంలోని తంజావూరు సమీపంలో జన్మించిన రంగనాథన్ భారతదేశంలో ఆధునిక గ్రంథాలయాల నిర్మాణానికి నిరంతర కృషి చేశారని పేర్కొన్నారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన మాధవరావు మాట్లాడుతూ రంగనాథన్ ఒకవైపు స్వతంత్ర ఉద్యమంలో చురుకుగా పాల్గొనడంతో పాటు ప్రజలకు జ్ఞానాన్ని పెంపొందించే గ్రంథాలయ స్థాపనకు అవిరల కృషి చేశారని తెలిపారు. ఆయన కృషి వల్లనే నేడు లక్షలాది గ్రంథాలయాలు ఆవిర్భవించి కోట్లాదిమంది ప్రజలను విద్యావంతులుగాను, అక్షరాస్యులుగాను, జ్ఞానవంతులుగా, పరిశోధకులుగా మార్చుతున్నాయని తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చరిత్ర శాఖాధిపతి డాక్టర్ బాలకొండ గంగాధర్, తెలుగు శాఖధిపతి డాక్టర్ నాగలక్ష్మి దేవి, వాణిజ్య శాఖ అధిపతి డాక్టర్ మల్లేశ్వరమ్మ, కంప్యూటర్ శాఖ అధ్యాపకుడు షఫీ ఉద్దీన్, కేశమ్మ, వినోద్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా ను జయప్రదం చేయండి

## - బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్

ప్రజాభూమి, వేంపల్లె



అజాదీ కా అమృత మహోత్సవం లో భాగంగా స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ జాతీయ జెండాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ జెండా అనేది కులం మతం వర్గం అన్న తేడా లేకుండా ప్రతిఒక్కరు తమ ఇళ్లపై జాతీయ జెండా ను ఎగరవేయాలని అన్నారు. ఎందరో మహానుభావుల బలిదానం వల్ల మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు, జతీయ జెండా ను మనం చూసినపుడు ఈ దేశమ్ కోసం ఏదైనా చేయాలనే భావన మనలో కలుగుతుందని అన్నారు, ఒకే దేశం, ఒకే జెండా, ఒకే రాజ్యాంగం ఉండాలని దేశం కోసం బలిదానము అయిన శ్యాం ప్రసాద్ ముఖర్జీ కి ఇది నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేషనల్ కౌన్సిల్ మాజీ సభ్యులు లక్ష్మిరెడ్డి, రామచంద్రా రెడ్డి, బీజేపీ వేంపల్లి, వీరపునాయునిపల్లె మండల శాఖ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, తులసి నాయుడు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్.సునీల్, ఎర్రబోయిన రవి యాదవ్, ప్రసాద్, జగదీష్, మహేష్, విశ్రాంత సైనికులు అనిల్, శివయ్య, మస్తాన్, శివారెడ్డి, షేక్ బాషా, సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఫిజియోథెరఫి పరికరాలతో పీహెచ్‌సీ ల్లో వృద్ధులకు మెరుగైన సేవలు

ప్రజాభూమి, వేంపల్లె




జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా పీహెచ్‌సీ సిబ్బంది నర్సులకు స్ట్రెస్ మేనేజ్‌మెంట్ మరియు ఫిజియోథెరపీ పై డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ఖాజా మొహిద్దీన్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణా శిబిరం నిర్వహించారు. వృద్ధుల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం పీహెచ్‌సీ, సీహెచ్‌సీ కేంద్రాల్లో జెరియాట్రిక్ క్లినిక్‌లను ప్రారంభిం చింది. ఈ క్లినిక్‌లలో వృద్ధులకు అత్యాధునిక ఫిజియోథెరపీ సేవలు అందించేందుకు స్టేషనరీ సైకిల్ , ఐఆర్‌ఆర్ ల్యాంప్, వాకర్స్, షోల్డర్ వీల్, గైట్ ట్రైనర్ వంటి ఆధునిక పరికరాలు సమకూర్చారు. పరికరాల వినియోగం, రోగులకు ఉపయోగాలు వివరించే విధానంపై డాక్టర్ దీప (ఎంపీటీ) సమగ్ర శిక్షణ ఇచ్చారు. అదే విధంగా, మానసిక ఆరోగ్యం దృష్ట్యా స్ట్రెస్ మేనేజ్‌మెంట్పై డాక్టర్. కవిత (సైకియాట్రిస్ట్) నర్సులకు ప్రత్యేక సూచనలు అందించారు. శిక్షణా కార్యక్రమానికి డాక్టర్. విష్ణు (ఎపిడెమాలజిస్ట్, ఎన్సీడీ) ప్రారంభోత్సవం చేసి, వృద్ధుల ఆరోగ్య పరిరక్షణలో నర్సుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ స్టాప్ నర్సులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

## -ఆగస్టు 15 న స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించనున్న ముఖ్యమంత్రి

## -ఎస్. ఇలక్కియ, ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్




ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ: మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తామనే హామీ మేరకు కూటమి ప్రభుత్వం 2025 ఆగస్టు 15 నుంచి స్త్రీ శక్తి పథకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లాంఛనంగా ప్రారంభించ నున్నారు. ఈ పథకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆగస్టు 15 శుక్రవారం సాయంత్రం పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ సిటీ టెర్మినల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లను బుధవారం ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి ఎస్. ఇలక్కియ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులతో జరిపిన సమీక్షలో గౌరవ ముఖ్యమంత్రి ప్రాంగణానికి వచ్చే ఏరియాలో ఏవిధమైన ట్రాఫిక్ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీసులకు సూచిస్తూ, వారు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం జరిగే ప్రాంతంలో తీసుకోవాల్సిన పోలీసు బందోబస్తు చర్యలను ఉన్నతాధికారులతో చర్చించారు. వేలమంది పండిట్ నెహ్రూ బస్సు స్టేషన్ లోని సిటీ టెర్మినల్ కు వస్తారని వారికి కావలసిన త్రాగు నీరు, టాయిలెట్స్ ఏర్పాటు చేయాలన్నారు. సాధారణ ప్రజలకు ఏవిధమైన అడ్డంకులు కలగకూడదన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్ష మేరకు చర్యలు చేపట్టాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. నగరంలో ట్రాఫిక్ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని, బస్సులకు ఏవిధమైన అంతరాయం కలగకుండా సజావుగా ప్రయాణించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటన పూర్తి అయ్యే వరకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యంగా అందరు మహిళలే వస్తున్నందున్న దానికి తగ్గ ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ శానిటేషన్ అధికారులకు సూచించారు. సమీక్ష అనంతరం వేదిక వద్ద చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. అంతేకాకుండా పబ్లిక్ గ్యాలరీ తదితరమైన ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించారు. గౌరవ ముఖ్యమంత్రి వచ్చే ప్రదేశం, వెళ్లే ప్రదేశాన్ని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. అంతేకాకుండా గౌరవ ముఖ్యమంత్రి ప్రారంభించే బస్సులు ఉంచే ప్రదేశాన్ని జాయింట్ కలెక్టర్ ఇలక్కియ పరిశీలించారు. కార్యక్రమంలో డీసీపీ కేజీవీ సరిత, డీసీపీ (ఐఎస్ డబ్లూ) ఎస్వీడీ ప్రసాద్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఎమ్.వై. దానం, ఆర్టీసీ ఈడీ జీ. విజయ రత్నం, అసిస్టెంట్ డైరెక్టర్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ నాన్ క్యాడర్ ఎస్సీ టి. శోభా మంజరి, ఏసీపీ సౌత్ (లా అండ్ ఆర్డర్) డి. పవన్ కుమార్, ఆర్ అండ్ బీ డీఈ శశిభూషణ్, సెంట్రల్ ఎమ్మార్వో వెంకట్రామయ్య, తదితర అధికారులు పాల్గొన్నారు.

# నేడే ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల కౌంటింగ్ :అందరి దృష్టి ఒంటిమిట్టపైనే

## బ్యాలెట్ బాక్సుల్లో తేలనున్న అభ్యర్థుల భవితవ్యం

ప్రజా భూమి ఒంటిమిట్ట





ప్రతిష్టాత్మకంగా జరిగిన ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల కౌంటింగ్ ఈనెల 14న నేడు గురువారం కడపలో ఉర్దూ యూనివర్సిటీలో కౌంటింగ్ జరగనుంది. బ్యాలెట్ బాక్సుల్లో అభ్యర్థుల భవితవ్యం తేలనుంది. జడ్పిటిసి ఉప ఎన్నికల్లో 11 మంది అభ్యర్థులు బరిలో ఉన్న ప్రధానంగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇరగం రెడ్డి సుబ్బారెడ్డి ల మధ్యనే ప్రధాన పోటీ నెలకొంది ఒంటిమిట్ట మండలంలో 30 పోలింగ్ బూతులు 24 606 ఓట్లు ఉన్నాయి మంగళవారం జరిగిన ఎన్నికల్లో 20062 ఓట్లు పోలయ్యాయి.81 .53 శాతం నమోదయింది ఇందులో పురుషులు 9755 మహిళలు 10307 బ్యాలెట్ పేపర్ ద్వారా ఓట్లు వేశారు పులివెందుల ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికలు ప్రధాన రాజకీయ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో రాష్ట్రవ్యాప్తంగా అందరి దృష్టి జడ్పిటిసి ఉప ఎన్నికలపై పడింది ముందుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రచారంలో దూసుకుపోయారు కాగా రాష్ట్ర స్థాయి మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బీసీ జనార్దన్ రెడ్డి మంత్రి ఫరూక్ ఒంటిమిట్టలో మకాం వేసిపరిస్థితిని తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా మార్చుకున్నారు. ముఖ్యంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు చామర్తి జగన్మోహన్ రాజులు తెలుగుదేశం పార్టీకి అనుకూల పవనాలను మార్చడానికి కృషి చేశారు తెలుగుదేశం పార్టీలో వర్గపరు ఉన్నప్పటికీ అన్ని వర్గాలు పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేశారు ఓటుకు తెలుగుదేశం పార్టీ తరఫున 3 వేల రూపాయలు పంచితే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 2 వేలు రూపాయలు పంపిణీ చేశారు. దీంతో తెలుగుదేశం పార్టీ పార్టీ వైపు ఓటర్లను ఆకర్షించేలా చేశారు. పోలింగ్ రోజున మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు చామర్తి జగన్మోహన్ రాజు లు ఏకపక్షంగా ఓటింగ్ జరుపుకున్నారని వైసీపీ నేతలు ఆరోపించారు వైసీపీ ప్రభుత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను కనీసం నామినేషన్ వేయకుండానే దౌర్జన్యంగా ఏకగ్రీవంగా అభ్యర్థులను ఎన్నుకున్నారని మంత్రి ఆరోపించారు ఈ నేపథ్యంలో ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల కౌంటింగ్ లో ఎవరు విజేతలు అవుతారో వేచి చూడాలి

# రీపోలింగ్ కపట నాటకం రీపోలింగ్ ను వైకాపా పార్టీ బహిష్కరించాం

## 15 స్థానాలలో రీపోలింగ్ జరగాలి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మండలం పరిధిలోని అచ్చవెల్లి, కొత్తపల్లి గ్రామాలలో రీపోలింగ్ ను వైకాపా పార్టీ బహిష్కరించిందని, రీపోలింగ్ కపట నాటకం అని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. బుధవారం జగన్ క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ 15 స్థానాలలో రీపోలింగ్ జరపాలని కోర్టును ఆశ్రయించడం జరిగిందన్నారు. ముందు వెబ్ కాస్ట్ రీలీజ్ చేసి దొంగ ఓటర్లను గుర్తించిన తర్వాత మొత్తం 15 బూత్ లలో రీపోలింగ్ జరపాలని ఆయన డిమాండ్ చేశారు.
మంగళవారం నాడు పోలింగ్ కేంద్రాల వద్ద జరిగిన అరాచకాలను రాష్ట్రం అంతా చూసిందన్నారు. కంటి తుడుపు చర్యగా రెండు కేంద్రాల్లో రీపోలింగ్ అంటేసరికాదన్నారు.అసలు ఓటర్లను, ఏజెంట్లను పోలింగ్ బూత్ లలోకి వెళ్లకుండా అడ్డుకుని ఎలా ప్రజాస్వామ్యయుత ఎన్నికలంటారని ఆయన ప్రశ్నించారు. టిడిపి నాయకులు చేసిన అరాచకం బయటకు రాకుండా ఉండాలనే అర్ధరాత్రి 2 గంట లకు రెండు బూత్ లలో రీపోలింగ్ ప్రకటించారని ఆవేదన వ్యక్తంచేశారు. టిడిపి అరాచకాలను కప్పిపుచ్చేందుకు, కోర్టుకు వెళ్తామన్న భయంతోనే ఇలా రెండు బూత్ లలో రీపోలింగ్ ప్రకటించడం జరిగిందన్నారు.పలువురు ఇండిపెండెంట్ అభ్యర్థులు సైతం రీపోలింగ్ బహిష్కరించారు అన్నారు. వెంటనే వెబ్ కాస్టింగ్ అభ్యర్థులకు ఇవ్వాలని, భారీ ఎత్తున అక్రమాలను ఆధారాలతో సహా నిరూపిస్తా మన్నారు.దొంగ ఓటర్లను గుర్తించిన తర్వాతే అన్ని పోలింగ్ బూత్ లలో మళ్లీ పోలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. జమ్మలమడుగు, ముద్దనూరు, ప్రొద్దుటూరు, తదితర ప్రాంతాల నుండి వచ్చి ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసి విచ్చలవిడిగా దొంగ ఓట్లు వేసుకున్నారన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటర్లు పోలీసుల కాళ్లు పట్టుకొని మా ఓటు హక్కును మేము వినియోగించుకుం టామని అడిగినా కూడా వారు స్పందించలేదన్నారు. భయానక వాతావరణంలో ఎలక్షన్ జరిగిం దన్నారు. ఎన్నికల కమిషన్ స్పందించి 15 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.

# బహిష్కరించకుంటే బావిలో పడండి: ప్రజలే మిమ్మల్ని బహిష్కరించారు

## ఓటమిని అంగీకరించలేక వైసీపీ డైవర్షన్ పాలిటిక్స్

## మంత్రి సవిత, ఆదినారాయణ రెడ్డి, బీటెక్ రవి

ప్రజాభూమి, పులివెందుల



బహిష్కరించకుంటే బావిలో పడండి అని, ప్రజలే మిమ్మల్ని బహిష్కరించారని ఓటమిని అంగీకరిం చలేక వైకాపా పార్టీ డైరెక్షన్ పాలిటిక్స్ చేస్తోంద ని, మంత్రి సవిత, ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, పులివెందుల టిడిపి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి లు అన్నారు. బుధవారం టిడిపి కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామాలలో ఓటర్లు ఓటు వేయలేదని అవినాశ్ రెడ్డి రీపోలింగ్ అడిగారని వారు విమర్శించారు. అవినాష్ రెడ్డి రీపోలింగ్ అడిగి మళ్లీ ఇప్పుడు బహిష్కరిస్తున్నట్లు ప్రకటించుకుం టున్నారని వారు మండిపడ్డారు. జెడ్పీటీసీ ఉప ఎన్నిక ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రజా స్వామ్యబద్ధంగా జరిగింద న్నారు. ఓడిపో తామని తెలిసి వైసీపీ లేనిపోని సాకులు చెబుతోందని వారు విమర్శించారు. అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన హామీలకు ప్రజలు ఆకర్షితులై స్వచ్ఛందంగా ఉదయం నుండే లైన్ లో నిలబడి ఓట్లు వేశారన్నారు. ఓటమి భయంతో ఎన్నికల కమిషన్కు వందల మెయిల్స్ పెట్టారన్నారు. 15 స్థానాలలో రీపోలింగ్ కావాలని అడిగితే, ఎన్నికల కమిషన్ పరిశీలించి రెండు స్థానాలలో రీపోలింగ్ జరపాలని చెప్పడం జరిగిందన్నారు. అచ్చువెల్లి, కొత్తపల్లి గ్రామాలలో రీపోలింగ్ పెడితే ఎన్నికలను బాయ్ కాట్ చేస్తున్నామని ఎంపీ చెప్పడం విడ్డూరం గా ఉందన్నారు. రెండు పోలింగ్ కేంద్రాలలో ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి ఓట్లు వేస్తున్నారన్నారు. మీరు ఎన్ని రాద్ధాంతాలు చేసినా పులివెందులలో మీ పని అయిపోయిందన్నారు. ప్రజలు మేము అభివృద్ధి చేస్తామనే నమ్మకంతో మాకు ఓట్లు స్వచ్ఛందంగా వేయడం జరిగిందన్నారు. ఈ ఎన్నికల్లో మారెడ్డి లతారెడ్డి ఘన విజయం సాధిస్తుందన్నారు. గ్రామాలలో ప్రజలు మాకు చెప్పిన సమస్యలు అన్నిటిని తొందరలోనే నెరవేరుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పార్థసారథి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నవ్విపోదురు గాక ! నాకేంటి సిగ్గు అనే చందంగా జగన్ తీరు..

## చెప్పేవి నీతులు.. తీసేవి గోతులు నీతులు చెప్పేముందు..ఆచరించేది నేర్చుకో శాంతియుతంగా జడ్పిటిసి ఉపఎన్నిక-ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒకరికి నీతులు చెప్పేముందు తాను ఆచరించేది నేర్చుకో వాలని ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి జగన్ కు సూచించారు. బుధవారం ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉప ఎన్నిక గురించి మాట్లాడుతూ దౌర్జన్యాలు,అరాచకాలు చేస్తే తాత్కాలిక ఉపయోగపడతాయేమో అని చెప్పడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. 2019 సంవత్సరంలో దాడులు,దౌర్జన్యాలు, అరాచకాలు చేయడం వల్లనే రాష్ట్ర ప్రజలు వైకాపా పార్టీకి 11 సీట్లకే పరిమితం చేశారని ఆయన గుర్తు చేశారు. ఇతరులకు నీతులు చెప్పడం కంటే మనం ముందు ఆచరిస్తే బాగుంటుందని ఆయన వైయస్ జగన్కు తెలియజేశారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి చెప్పేది నీతులు బాగా చెప్తాడని, వెనుక తీసేవి గోతులు పెద్దగా ఉంటాయన్నారు. జెడ్పిటిసి ఉప ఎన్నికల్లో ఒకటి రెండు సంఘటనలు చోటు చేసుకున్న మాట నిజమే అని, అందుకే ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 2 పోలింగ్ బూత్ లలో రీపోలింగ్ నిర్వహిం చారన్నారు. వైయస్ జగన్ 15 బూత్ లలో రీపోలింగ్ చేయాలని, దీంతోపాటు కేంద్ర భద్రతా బలగాల మధ్య పోలింగ్ నిర్వహించాలని చెప్పడం నవ్విపోదురు గాక నాకేంటి సిగ్గు అనే చందంగా జగన్ తీరు ఉందన్నారు. వైయస్ జగన్ ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు ఎందుకు కేంద్ర భద్రత బలగాల మధ్య ఎన్నికలు నిర్వహించలేదని, ఇప్పుడు ఎందుకు నిర్వహించాలని అడుగుతున్నా రని ఆయన ప్రశ్నించారు. గత వైకాపా వైకాపా ప్రభుత్వంలో ఎన్ని వేల ఎంపీటీసీలు,ఎన్ని వేల జడ్పిటిసిలు ఏకగ్రీవం చేశారో గుర్తులేదా ఆయన ప్రశ్నించారు అలాగే పులివెందుల మున్సిపల్ ఎన్నికలలో తెలుగుదేశం నాయకులను బెదిరించి 33 వార్డులను ఏకగ్రీవం చేయలేదా అని ఆయన ప్రశ్నించారు. అలాగే శాసనమండలి ఎన్నికలలో లింగాల మండలంలో ఏజెంట్ ల ని బయటికి పంపించి తెలుగుదేశం నాయకులపై దాడులకు పాల్పడలేదా అని, తాను ఎమ్మెల్సీగా గెలిచిన తరువాత డిక్లరేషన్ ఫారం అందజేసేందుకు ఎన్నో కుట్రలు పన్నారని, అప్పుడు దౌర్జన్యాలు చేస్తున్నా మని గుర్తు రాలేదా అని వీటన్నిటికీ వైయస్ జగన్మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో జరిగిన దాడులు ఘోరాల గురించి ఎవరిని అడిగినా చెప్తారని ఆయన అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి హాయంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా పులివెందుల నుంచి 1000 నుంచి 4, 000 మంది కాంగ్రెస్ కార్య కర్తలు ఎన్నిక చోటికి వెళ్లి బాంబులతో బెదిరించి రిగ్గింగులు చేయలేదా అని ఆయన ప్రశ్నించారు. ఎన్నో పాపాలు,నేరాలు-ఘోరాలు చేయడం వల్లనే ఈనాడు ఈ దుస్థితి ఏర్పడిందన్నారు. అలాగే జగన్ బొత్స నారాయణతో రాయబారం జరిపి కాంగ్రెస్ పార్టీలోకి చేరేందుకు పన్నాగాలు పన్నుతు న్నారని, పిసిసి అధ్యక్షురాలుగా వైఎస్ షర్మిల ను తప్పించినందుకు కుట్రలు పన్నుతున్నారన్నారు. పులివెందుల,ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికలు శాంతియుతంగా ఎలాంటి ఘర్షణలు చోటు చేసుకో కుండా జరిగాయని ఈ ఉప ఎన్నికలలో తెలుగు దేశం పార్టీ అఖండ మెజార్టీతో గెలుస్తుందని ఆయన ఆశాభాగ్యం వ్యక్తం చేశాడు ఈ కార్యక్రమం లో మైసూరా రెడ్డి,వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

# ప్రశాంతంగా జడ్పిటిసి ఉప ఎన్నిక రీపోలింగ్

## రీ పోలింగ్ ను బహిష్కరించిన వైకాపా

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల జెడ్పిటిసి ఉప ఎన్నికల లో భాగంగా రెండు పోలింగ్ బూత్ లలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అధికారులు రీపోలింగ్ నిర్వహిం చారు. ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో కూటమి ప్రభుత్వం, పోలీసులు కుమ్మక్కై ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు రానీయకుండా, బయట ప్రాంత వ్యక్తులు వచ్చి ఓట్లు వేశారని కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేసిన విషయం విధితమే. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బుధవారం అచ్చవెల్లిలోని 3 నెంబర్ పోలింగ్ బూత్ కు, అలాగే కొత్తపల్లిలోని 14వ నెంబరు పోలింగ్ బూత్ కు రీపోలింగ్ నిర్వహించారు. ఈ రీపోలింగ్ కు వైకాపా పార్టీ బహిష్కరించడంతో ఓటు వేసేందుకు ఓటర్లు రాకపోవడంతో అధికారులు ఓటర్ల కోసం వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొనింది. రీ పోలింగ్ సందర్భంగా పోలీసులు పటిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎన్నికల సమయం ముగిసే సరికి అచ్చవెల్లిలోని మూడవ పోలింగ్ బూత్ లో 492 ఓట్లకు గాను 337 ఓట్లు పోలయ్యాయని అలాగే కొత్త పల్లెలోని 14వ బూత్ లో 1273 ఓట్లకు గాను 691 పోలయ్యాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెల్లడించారు.

### పోలింగ్ బూత్ లను పరిశీలించిన ఎస్పీ :

జడ్పిటిసి ఉపఎన్నిక సందర్భంగా అచ్చి వెల్లి, కొత్త పల్లెలో జరుగుతున్న రీపోలింగ్ సంబంధించి పోలింగ్ బూత్ లను ఎస్పీ అశోక్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ సరళి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. రిగ్గింగులు పాల్పడకుండా చూడాలని సిబ్బందికి ఆదేశించారు.పోలింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టిగా నిఘా ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు తెలియజేశారు.

ప్రజాభూమి



## చంద్రగిరి ప్రభుత్వ ఆసుపత్రికి దాతల సహాయం...!

ప్రజాభూమి ,చంద్రగిరి:



చంద్రగిరి ఏరియా ఆసుపత్రికి అమెరికాలో ఉంటున్న దాతలు ఏ. నరేంద్రనాథ్ రెడ్డి, హైమావతి దంపతులు ఒక స్ట్రెచర్, రెండు వీల్ చైర్లను విరాళంగా పంపించారు. ఈ సామాగ్రిని వారి తరపున జనార్దన్ రెడ్డి, విశాలాక్షి దంపతుల చేతులు మీదుగా ఆసుపత్రికి అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో పాటు, దాతలు చూపిన ఔదార్యం ప్రశంసనీయమని అన్నారు. ఇలాంటి సహాయ సహకారాలు ఆసుపత్రికి ఎంతో అవసరమని, భవిష్యత్తులో కూడా దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కవిత, డాక్టర్ కీర్తి, డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ జీనత్, డాక్టర్ స్వర్ణ, డాక్టర్ సుష్మా, డాక్టర్ హేమంత్, హెడ్ సిస్టర్ కళావతి, స్టాఫ్ నర్సులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్ లో దాడి చేసిన ముద్దాయిని 24 గంటల్లో పట్టుకున్న పోలీసులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం కేవలం 48 గంటల్లో ముద్దాయి పై దాడి చేసిన ప్రత్యర్థి నీ పట్టుకొని రిమాండ్ కు తరలించిన పోలీసులు...ముండ్లమూరు మండలం ఈదర గ్రామానికి చెందిన ముద్దాయి బాపిరెడ్డి కోర్టు లో వాయిదాకు హాజరై ఊరికి వెళ్తున్న క్రమంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో కారం చల్లి దాడి చేసిన ప్రత్యర్థి ఫ్యాక్షన్ నేపథ్యంలో ఇరుకుటుంబాల మధ్య పాత గొడవలు ఉన్నట్టు పోలీసులకు.తెలిపినముద్దాయి..ఎస్పీ దామోదర్ ఆదేశాలతో డిఎస్పి నాగరాజు పర్యవేక్షణలో సీఐ సుబ్బారావు మరియు పట్టణ ఎస్సైలు త్వరితగతిన దర్యాప్తు చేసి, పై కేసులోని ముద్దాయి వెంగళ రెడ్డి ని అదుపులోనికి తీసుకొని రిమాండ్ కు తరలించినట్లు మీడియా సమావేశంలో తెలిపిన పోలీసులు.

## మండల అధికారులు అప్రమత్తంగా ఉండాలి.

### వర్షాల దృష్ట్యా ప్రజలు సురక్షిత ప్రాంతాలలో ఉండాలి.తాసిల్దార్ చిరంజీవి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేని వర్షాలు పడుతున్నాయని మండల అధికారులు అప్రమత్తంగా ఉంటూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తాసిల్దార్ చిరంజీవి సూచించారు. అంతేకాకుండా మార్కాపురం మండలంలోని పలు ప్రాంతాలలో కూడా వర్షాలు పడుతున్నాయని, లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకొని ఉండాలని, ఏమైనా సంఘటనలు జరిగినప్పుడు వెంటనే తమకు తెలియజేయాలని, మండల తాసిల్దార్, మెజిస్ట్రేట్ చిరంజీవి ఒక ప్రకటనలో తెలిపారు.

## పులివేందులలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు.

### కూటమి సర్కార్ పై సయ్యద్ గౌస్ మోహిద్దీన్ ఫైర్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం జడ్పీటీసీ ఎన్నికల సందర్భంగా పులివేందులలో కూటమి సర్కార్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ విమర్శించారు. ఈ ఎన్నికల్లో టీడీపీ నేతలు చేసిన గుండాయిజం వీడియోలతో సహా వెలుగులోకి వచ్చాయని ఇది చాలదా కూటమి సర్కార్ గుండాయిజంను ప్రోత్సహిస్తోందని చెప్పడానికి అని ఆయన పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో ఎప్పుడు ఇంత అరాచకం జరగలే పులివెందులలో ఓడితే.తమ.ప్రతిష్ట.దెబ్బతింటుందని కూటమి సర్కార్ పంతానికి పోయి గుండాయిజం ప్రోత్సహిస్తోందని విమర్శించారు. నిజాయితీగా గెలిపించుకునే సత్తా తెలుగుదేశం పార్టీకి లేక దాడులు దౌర్జన్యాలకు పాల్పడుతూ వైసిపి నాయకులను, ఓటర్లను భయభ్రాంతులకుగురిచేశారని,,రాష్ట్ర ప్రజలు.వీటన్నిటిని గమనిస్తున్నారని, త్వరలోనే కూటమి సర్కార్ కు గుణ పాఠం తప్పదని ఆయన హెచ్చరించారు.

## పెద్దారవీడు ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన వి. సాంబశివయ్య.

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం పెద్దారవీడు ఎస్సై గా సాంబశివయ్య బాధ్యతలు చేపట్టారు. ఒంగోలు సిసిఎస్ నుండి వచ్చిన ఆయన గతంలో త్రిపురాంతకం, కొమరోలు మండలలో సమర్థవంతంగా విధులు నిర్వహించి అందరి మన్ననలు పొందారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై సాంబశివరావును పోలీస్ సిబ్బంది అభినందించారు.ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న పి అనిల్ కుమార్ వి ఆర్ కి బదిలీ అయిన విషయం తెలిసింది.

## ఆగష్టు 16న టిటిడి గోసంరక్షణ శాలలో జరుగు గోపూజ కు తుడా చైర్మన్ కు ఆహ్వానం

ప్రజా భూమి, తిరుపతి



టిటిడి శ్రీ వేంకటేశ్వర గో సంరక్షణ శాలలో ఆగష్టు 16వ తేదీన గోకులాష్టమి సందర్భంగా వార్షిక గోపూజను నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. శనివారం రోజున ఉదయం శ్రీ వేణుగోపాల స్వామి వారికి అభిషేకం తదుపరి వేణుగానం, వేద పఠనం తదితర కార్యక్రమాలు చేపడుతారు. అటు తర్వాత శ్రీ వేణుగోపాల స్వామి సన్నిధిలో గోపూజ, హారతి తదితర కైంకర్యాలు చేపడుతారు. ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరుతూ టిటిడి అధికారులు తుడా చైర్మన్, టిటిడి బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డిని ఆహ్వానించారు.

## యూరియా అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు..

### సహాయ వ్యవసాయక సంచాలకులు బాలాజీ నాయక్..

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మండలంలోని అన్ని ఫెర్టిలైజర్ షాపుల డీలర్లకి సహాయ వ్యవసాయ సంచాలకులు డి.బాలాజీ నాయక్ మీటింగ్ నిర్వహించడం జరిగినది. యూరియా అమ్మకాన్ని ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కాకుండా, అధిక ధరలకు అమ్మినా, నాణ్యతలేని కల్తీ ఎరువులు విక్రయించిన, ఎరువులు కొనుగోలు చేసిన రైతుకి రసీదు ఇవ్వకపోయినా, డీలర్ల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కార్యక్రమంలో ఏవో బుజ్జి బాయ్ వి. ఏ వో లు రైతులు పాల్గొన్నారు

## రాయలసీమ రీజియన్ బిఆర్సి యాజమాన్యుల శిక్షణ కార్యక్రమం

### ప్రకృతి వ్యవసాయ క్షేత్రాల సందర్శన - ఇన్పుట్స్ తయారీ విధాన శిక్షణ

ప్రజాభూమి, తిరుపతి రూరల్

నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫామింగ్ కార్యక్రమంలో భాగంగా రాయలసీమ రీజియన్ (తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప, నంద్యాల, కర్నూలు) జిల్లాల బిఆర్సి (బయో ఇన్పుట్స్ రిసోర్స్ సెంటర్) శిక్షణ కార్యక్రమం తిరుపతి జిల్లా రాస్ కృషి విజ్ఞాన కేంద్రంలో 11వ తేదీ నుంచి 14వ తేదీ వరకు నాలుగు రోజులు శిక్షణ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు సాధికార సంస్థ తిరుపతి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ షణ్ముగం ఆధ్వర్యంలో జరుగుతుంది. శిక్షణ కార్యక్రమంలో బుధవారం మూడవ రోజులో భాగంగా తిరుపతి రూరల్ మండలం వేమూరు గ్రామంలోని అయ్యప్ప నాయుడు ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను బిఆర్సి యాజమాన్యులు 40 మంది సందర్శించారు. ఉదయం ఏటీఎం మోడల్ లో విత్తనాలు, పలు రకాల నారు నాటడం చేశారు. ప్రకృతి వ్యవసాయ విధానాల్లో భాగంగా ముఖ్యంగా ఇన్పుట్స్



తయారీలో భాగంగా బ్రహ్మాస్త్రం, అగ్నిఅస్త్రం, దశపర్ని కషాయాలు మరియు పంచగవ్య తయారు చేయు విధానాలను ప్రత్యక్షంగా చేశారు. చెరుకులో వినూత్నంగా ప్రయోగంలో భాగంగా ఆకుకూరలు, కూరగాయలు విత్తనాలు నాటారు. పిఎండిఎస్ విత్తనాలను వెదజల్లారు. బిఆర్సి యాజమాన్లకు పూర్తిస్థాయిలో కషాయాలు తయారీ విధానాన్ని ప్రకృతి వ్యవసాయ రైతు అయ్యప్ప నాయుడు క్షుణ్ణంగా వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా ప్రాజెక్టు అడిషనల్ డి పి యం పట్టాభిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జాతీయ మిషన్ ప్రకృతి వ్యవసాయం విస్తరణలో భాగంగా ప్రతి



పంచాయతీలోనూ ఇంపుట్స్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్య ఉద్దేశంతో బి ఆర్ సి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నదని , బిఆర్సి యాజమాన్యులు ప్రకృతి వ్యవసాయాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ప్రత్యేక పాత్ర పోషిస్తారని ప్రతి ఒక్క రైతుకి ప్రకృతి వ్యవసాయ విధానాలు కషాయాలు గ్రూప్ ప్రమోటర్స్ గ్రామపంచాయతీ స్థాయినించే వృద్ధి చెందే విధంగా వివరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎం పి ఎం ఎంటి సత్యనారాయణ, జిల్లా రిసోర్స్ పర్సన్స్ నాగరాజు, నరేంద్ర, బి ఆర్ సి యజమానులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలకు బెంచీలు, స్కూల్ డైరీ, వాటర్ ప్లాంట్ వితరణ..!

### బెంచీలు వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని..

ప్రజాభూమి,చంద్రగిరి



చంద్రగిరి మండల పరిధిలోని కొట్టాల జిల్లా పరిషత్ పాఠశాలకు స్ఫూర్తి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో బెంచీలు స్కూల్ డైరీ వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగా వితరణ చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే పులివర్తి నానికి మండల విద్యాశాఖ అధికారి, కొటాల జిల్లా పరిషత్ పాఠశాల సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.కొటాల జిల్లా పరిషత్ పాఠశాలకు సుమారు 3లక్షల రూపాయలు విలువు గల 30 బెంచీలు వితరణ చేసిన స్ఫూర్తి ఫౌండేషన్ వారు.ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగా స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ ఆధ్వర్యంలో కొటాల జిల్లా పరిషత్ పాఠశాలకు వితరణ చేయడం



జరిగింది. ఈ సందర్భంగాచంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ కొటాల జిల్లా పరిషత్ పాఠశాల స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ పాఠశాలకు బెంచీలు, వాటర్ ప్లాంట్ వితరణ చేయడం చాలా సంతోషంగా ఉంది అని తెలిపారు. విద్య శాఖ మంత్రి నారా లోకేష్ బాధ్యతలు స్వీకరించిన రోజు నుండి విద్య వ్యవస్థలో ఎన్నో మార్పులు తెచ్చి.... విద్యార్థులకు విద్యతో పాటు మంచి నడవడిక అందించాలని గొప్ప సంకల్పంతో ఎన్నో మార్పులు తెచ్చారు. గత వైసిపి పాలనలో విద్య వ్యవస్థను గాలికి వదిలేసిన గత పాలకులు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, ఉపాధ్యాయ బదిలీల విషయంలో పార్టీలకు అతీతంగా బదిలీలు చేయడం, ఇది ఒక నిదర్శనం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తో పాటు ఎంఈఓ లలిత కుమారి, భాస్కర్ బాబు, గౌస్ బాషా, ఏజిపల్లి బాల, సింగ్ సుధా తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా ర్యాలీ . . నషా ముక్త్ భారత్ అభియాన్ పై అవగాహన

### యువత మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలకు బానిస కావద్దు

### రాష్ట్ర అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అవసరం :జిల్లా కలెక్టర్

### ఆగస్టు 15 న మహిళామణులకు ఉచిత బస్సు కార్యక్రమాన్ని ప్రారంభించనున్న ముఖ్యమంత్రిచిత్తూరు ఎం ఎల్ ఏ

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:

యువత మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలకు బానిసలు కాకూడదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం కూడలి నుండి ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన హర్ ఘర్ తిరంగా ర్యాలీని జిల్లా కలెక్టర్, చిత్తూరు ఎం ఎల్ ఏ గురజాల జగన్ మోహన్ లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ గాంధీ కూడలి నుండి ఎం ఎస్ ఆర్ సర్కిల్ మీదుగా నాగయ్య కళాక్షేత్రం చేరుకుని తిరిగి గాంధీ విగ్రహం కూడలి వరకు సాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గౌరవ ప్రధాన మంత్రి, రాష్ట్ర ప్రభుత్వం వారి ఆలోచన మేరకు ప్రతి ఊరిలో, ప్రతి జిల్లాలో, రాష్ట్ర స్థాయిలో మరియు దేశ స్థాయిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల రెండు వారాల పాటు నిర్వహించుకోవాలని తెలిపియున్నారన్నారు. ఈ వేడుకల్లో జెండా పట్టుకుని తిరగడమే కాకుండా దేశభక్తిని చాటాలని, మన పరిసరాలను, మన నగరాన్ని శుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యతని, యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని, ఈరోజుఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం లో భాగంగా సుమారు 2 వేలకు పైగా విద్యార్థుల తో మువ్వన్నెల జెండాతో ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ఈనెల 15వ తేదీన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగా జిల్లా కేంద్రంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి చే పతాకావిష్కరణ మహోత్సవం జరుగుతుందని, కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం డ్రగ్స్ ను అరికట్టాలని నషా ముక్త్ భారత్ అభియాన్ ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టిందన్నారు. సమాజంలో డ్రగ్స్ వాడకం పెరిగిందని, సమాజానికి ప్రమాదకరంగా మారిందన్నారు. యువత మేలుకుని డ్రగ్స్ కు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.




డ్రగ్స్ వాడకం వలన మానసికంగా, శారీరకంగా ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లల ప్రవర్తన పైనిఘాఉంచాలన్నారు. సమాజాన్నిఅభివృద్ధిచేయడానికి ప్రభుత్వ భాగస్వామ్యం తో పాటు ప్రజల భాగస్వామ్యం అవసరమన్నారు. సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండడం తమ ప్రాథమిక విధిగా భావించి మత్తు పదార్థాల రవాణా, అమ్మకం, వాడకం,తదితరులకు సంబంధించి సమాచారం తెలిస్తే తమ దృష్టికి తీసుకునిరావాలని, వీటిని అరికట్టడానికి ప్రభుత్వ యంత్రాంగంచర్యలుచేపడుతుందన్నారు. చిత్తూరు ఎం ఎల్ ఏ మాట్లాడుతూ త్రివర్ణ పతాకం సగర్వంగా ఎగిరేలా ప్రజలు బాధ్యతగానడుచుకోవాలన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకూడదన్నారు. చిత్తూరు నియోజకవర్గాన్ని డ్రగ్ ఫ్రీ చిత్తూరుగా మార్చడానికి ప్రభుత్వం తో పాటు ప్రజలు సహకరించాలన్నారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలను అరికట్టడానికి జిల్లా కలెక్టర్, ఎస్ పి లతో పాటు తాను కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆగస్టు 15న స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారని, మహిళామణులు ఈ పథకాన్ని వినియోగించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని, వీటిని సద్వినియోగం చేసుకుని యువత అభివృద్ధి చెందాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ అముద, అడిషనల్ ఎస్ పి రాజశేఖర్, డి ఈ ఓ వరలక్ష్మి, , తదితరులు పాల్గొన్నారు.

## మండల సింగల్ విండో చైర్మన్ గా సురేంద్రనాథ్ రెడ్డి ఎన్నిక

ప్రజా భూమి ముద్దనూరు

మండల పరిధిలోని ఆర్ జి పల్లె గ్రామానికి చెందిన రాజుల సురేంద్ర నాథ్ రెడ్డి సింగల్ విండో చైర్మన్ గా ఎన్నికైనట్లు సహకారం బ్యాంకు సీఈవో రత్నం బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈయన గత ఐదు సంవత్సరాల నుండి బిజెపి మండల అధ్యక్షునిగా కొనసాగుతూ గత ఎన్నికలలో కూటమి( బిజెపి) గెలుపుకు కృషి



చేసినందుకు గాను బిజెపి ఎం ఎల్ ఏ ఆదినారాయణ రెడ్డి, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి మండల బిజెపి నాయకుడు కటిక రెడ్డి మధుసూదన్ రెడ్డిల సహకారంతో అలాగే నా ఎన్నికకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి సురేంద్ర నాథ్ రెడ్డికృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు సమన్వయంతో పని చేయండి

### యువతకు హెల్మెట్ పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలిజిల్లా కలెక్టర్

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ కు సంబంధిత శాఖలు సమన్వయంతో సమిష్టిగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు.లిబుధవారం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన, జిల్లా అటవీ శాఖ అధికారి భరణి తో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా లోరోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడంలో భాగంగా ప్రధానంగా ప్రమాదం జరిగిన వెంటనే పోలీసు రెవెన్యూ శాఖల తో పాటు అత్యవసర వైద్య సేవలను అందించేందుకు అవసరమైన పూర్తి సమాచారం ను డి సి హెచ్ ఎస్, డి ఎం%డ% హెచ్ ఓ కలిసి సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. జిల్లాలో బ్లాక్ స్పాట్స్ ఉన్న ప్రదేశాలకు దగ్గరలో అత్యవసర వైద్య సేవలు పొందడంలో భాగంగా సామాజిక ఆరోగ్య కేంద్రాలలో అందుబాటులో ఉన్న డాక్టర్ల వివరాలు, వారి ఫోన్ నెంబర్లు, అందుబాటు లో ఉన్నబ్లడ్ గ్రూప్స్ సంబంధిత వివరములుఅంబులెన్స్ వివరాలు ఇలా వైద్య సేవలు అత్యవసరంగా అందించేందుకు అవసరమైనపూర్తిసమాచారాన్ని సిద్ధం చేయాలని DCHO ను ఆదేశించారు.ఈ వివరాలు పోలీసు,రెవెన్యూ అధికారుల వద్ద ఉన్నట్లయితే అనుకోకుండా ఎటువంటి ప్రమాదాలు జరిగిన వెంటనే క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎక్కువ అవకాశాలు ఉంటాయని ఈ దిశగా పని చేయాలని ఆదేశించారు.చిత్తూరు జిల్లాలోని ఎన్.హెచ్-140 రహదారి పరిధిలో ఉన్న అన్ని ప్రమాదకర ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి 140- 2,చీస 69-10,చీస% 42-7,(19) బ్లాక్ స్పాట్స్ తొలగించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జాతీయ రహదారి ప్రాధికార సంస్థవారిని ఆదేశించారు. ఈప్రాంతాల్లో పస్తుతపరిస్థితులను మెరుగుపరచడంతో పాటు, పోలీస్ శాఖ చేపట్టిన భద్రతా చర్యలను సమీక్షించి,అవసరమైన చోట సౌరబ్లింకర్లు,వీధిదీపాల అమరిక, ఎమ్ఓ ఆర్టీహెచ్ ఆమో దించిన మార్గదర్శకాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని. వివరమైన అంచనాలు సిద్ధం చేసి, పనుల టెండర్ ప్రక్రియను పూర్తి చేసి, కాంట్రాక్టర్‌కు 04న % జారీ చేయడం జరిగిందని.త్వరలోకుదుర్చుకుని పనులు ప్రారంభించాలని అందుకు అధికారులు ప్రణాళికల సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677